

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం, 1 ఆగస్టు 2025 | 8 పేజీలు

రైతుల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- అవుకు నుండి గండికోటకు నీరు విడుదల - కృష్ణమ్మకు జల హారతి ఇచ్చిన నేతలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల: కృష్ణా జలాలు అవుకు రిజర్వాయర్‌కు చేరిన నేపథ్యంలో గురువారం ఇక్కడి నుండి గండికోట ప్రాజెక్టుకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కృష్ణమ్మకు హారతి ఇచ్చారు. గాలేరు- నగరి సుజల స్రవంతి కాలువ ద్వారా కృష్ణా జలాలు పరవళ్ళు తొక్కాయి. రైతుల శ్రేయస్సే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని నేతలు పేర్కొన్నారు. రాయలసీమ రైతాంగానికి సాగునీరు అందించడం ద్వారా

పంటలను పరిరక్షించడం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు, ఇతర అధికారులు, కూటమి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

అధిష్టానం ఆదేశిస్తే పోటీకి సిద్ధం..

- కార్యకర్తల ఆమోదం మేరకు అభ్యర్థి ఎంపిక
- ఉప ఎన్నికపై బిటెక్ రవి స్పష్టీకరణ

విశాలాంధ్ర -పులివెందుల: తమ పార్టీ అధిస్టాం ఆదేశింస్తే పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నిక పోటీకి సిద్ధమని పులివెందుల అసెంబ్లీ టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి స్పష్టీకరించారు. స్థానిక టిడిపి కార్యాల యంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2023 ఫిబ్రవర జెడ్పీటీసీ సభ్యుడు మహేశ్వరరెడ్డి మృతి చెందాడ న్నారు. ఈ స్థానం భర్తీ కోసం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. అయితే ఉప ఎన్నికల పోటీ విషయమై జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, ఇన్‌చార్జి మంత్రి సవితతో చర్చించానన్నారు. పోటీ మాత్రం తప్పకుండా ఉంటుందన్నారు. తమ సతీమణి లేదా సోదరుడు ఎవరో ఒకరిని పోటీచేయించాలనే ఆలోచన ఉందన్నారు. ఈ విషయాన్ని కూడా మండల నాయ కులు, కార్యకర్తలతో చర్చిస్తానన్నారు. అనం తరం వారి ఆమోదయోగ్యం మేరకు అభ్యర్థి ని బరిలో నిలుపుతాయన్నారు. వైఎస్ రాజ శేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయం లో తమ స్వగ్రామంలో జరిగిన పంచాయతీ ఎన్నికలల్లో సర్పంచుగా పోటీ చేసి గెలిచా మన్నారు. రాజకీయాలలో ఎలా ఎదుర్కోవా లన్న ఆలోచన తనకుందన్నారు. ఇలాంటి విషయాలల్లో ఎంతటి రిస్క్ తీసుకునేదా నికైనా సిద్ధంగా ఉన్నామన్నారు. పార్టీ అధి ష్టానం సూచనలు పాటించడం తమ కర్త వ్యమన్నారు. ఈ విషయమై తమ పార్టీ అధి ష్టాం ఆదేశిస్తే పోటీ చేస్తామని, ఆదేశం కో సం ఎదురు చూస్తున్నామన్నారు. ఈ ఉప ఎన్నికలో తప్పక విజయం సాధిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. విలేకరు ల సమావేశంలో మంత్రి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగికి పదవి వివరణ తప్పనిసరి

- ఎస్సీ కార్పొరేషన్ జిల్లా అధికారి వెంకటసుబ్బయ్య

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలోని పంచాయతీ కార్యదర్శులు విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన చెట్ల ప్రభాకర్ రావు పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారి వెంకటసుబ్బయ్య మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, చిలేకాం పల్లె వీరనారాయణరెడ్డి హాజరయ్యారు పదవివరణ సమావేశం

నిర్ణయించారు.

2 లో

రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఖరారు

- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం ఆగస్టు 1 తేదీన జమ్మలమడుగు మండల పర్యటన ఖరారైందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ మేరకు ముఖ్యమంత్రి ఒక్కరోజు పర్యటన వివరాలను తెలియజేశారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా.. గూడెం చెరువు గ్రామంలో లబ్దిదారు గృహానికి వెళ్ళి పింఛన్ల పంపిణీ, ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొంటారు. తదనంతరం నానుబాల యల్లప్ప ఫంక్షన్ హాలులో స్థానిక నేతలతో భేటీ అవుతారు. అనంతరం గండికోటలో పలు అభివృధి, ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు.

షెడ్యూల్

శుక్రవారం ఉదయం 10:30గంటలకు ఉండవల్లిలోని నివాసం నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి విజయవాడ ఎయిర్పోర్ట్‌కు 10:55గంటలకు చేరుకొని, అక్కడి నుండి 11.00గం.లకు ప్రత్యేక విమానంలో బయలుదేరి కడప విమానాశ్రయానికి 11.45గంటలకు చేరుకుంటారు. 11.55గం.లకు హెలిక్యాప్టరులో బయల్దేరి.. మధ్యాహ్నం 12.15కు జమ్మలమడుగులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సమీపంలోనీ హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు.

2 లో

రాయలసీమ రాయల్స్ జెర్సీ, లోగో ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: నగరంలోని రిమ్స్ రోడ్డులో ఉన్న రాజారెడ్డి, వైయస్సార్ స్టేడియం లో రాయలసీమ రాయల్స్ జెర్సీ, లోగోలను అతిథులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైయస్సార్ స్టేడియం చైర్మన్ శ్రావణ్ రాజ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆంధ్ర ప్రీమియర్ లీగ్ లో రాయలసీమ తరపున ఆడేందుకు రాయలసీమ రాయల్స్ జట్టు ఏపిఎల్లో పాల్గొంటుందని తెలిపారు. పోటీలలో మంచి ప్రతిభ చూపి కప్పు సాధించాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో పిఈటీలు ఉండేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఆటల్లో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. ఐదు రోజులపాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. కడప, రాయలసీమకు సొంత టీం ఉండడం సంతోషంగా ఉందన్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీజన్ ఫోర్ జరపడం హర్షనీయమని పేర్కొన్నారు. ఆంధ్ర అసోసియేషన్ చైర్మన్ సానా సతీష్, ఎంపీ కేశినేని చిన్ని ఆధ్వర్యంలో జట్టు ముందుకు పోతుందని తెలిపారు. ఫ్రాంచైజీ యజమాని శ్రీధర్ మాట్లాడుతూ పోటీలలో క్రీడాకారులు మంచి ప్రతిభ చూపాలని పిలుపునిచ్చారు. గతంలో ఎప్పుడు స్పోర్ట్స్ లో పాల్గొనలేదని చెప్పారు. ఐపీఎల్ లో ఆడిన వారు తమ జట్టులో ఉన్నారని పేర్కొన్నారు. మంచి గ్రౌండ్ అందించారని తెలిపారు. రాయలసీమలో ప్రతిభగల క్రీడాకారులను పై స్థాయికి తీసుకెళ్లాలని తమ లక్ష్యమని చెప్పారు. మంచి టీమును తయారు చేస్తామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారులను మెడికల్ గా తయారు చేస్తామని తెలిపారు. నాలుగు రోజుల నుంచి జోనల్ మ్యాచులు ఈ స్టేడియంలో జరుగుతూ ఉన్నాయని చెప్పారు. ఐపీఎల్‌కు వెళ్లే క్రీడాకారులు తమకు కనపడుతూ ఉన్నారని పేర్కొన్నారు. క్రికెట్ పండగ వాతావరణం లో కొనసాగుతూ ఉందని తెలిపారు. ఇందులో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని చెప్పారు. మంచి టీమును ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. ఉదయము, ఫ్లడ్ లైట్స్‌లో ఆడియో సౌకర్యాన్ని కల్పించారని తెలిపారు. తమకు సహకరించిన కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కెప్టెన్ రషీద్, కోచ్ పైడి కాలవ విజయకుమార్, కమిటీ సభ్యులు విష్ణు ప్రీతం రెడ్డి, మధు రెడ్డి, మామిళ్ళ బాబు, కోటిపాటి లక్ష్మయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వరదను కలిసిన బలిజ సంఘం నాయకులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిని కామనూరులోని ఆయన స్వగృహంలో బలిజ సంఘం నాయకులు పరామర్శించారు. త్వరగా కోలుకొని ప్రజా క్షేత్రంలోని రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మంచి రాజా, సెక్రటరీ జయశంకర్, ఉపాధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు, తుపాకుల చంద్రమౌళి, రిటైర్డ్ ఎస్ఐ శంకర్‌రావు, సంఘ సభ్యులు తోట చంద్రశేఖర్, రవిశంకర్, తోట విజయ్, గాధంశెట్టి విశ్వనాథ్, చలపతి, రామకృష్ణ, అందే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ



విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాజుపాళెం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయులు రషీద్ ఖాన్, పోట్లదుర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు బి.పద్మనాభ రాజులు ఉద్యోగ విరమణ కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్సీ, టీడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.బచ్చల పుల్లయ్య పాల్గొని వారిని ఘనంగా సన్మానించారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని, వారు ఉపాధ్యాయులుగా ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దారని అన్నారు.

రెడ్డి పల్లెలోబాబు షూరిటీ -మోసం గ్యారెంటీ

- సర్పంచ్ నర్సారెడ్డి, మండల కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర-అట్లూరు: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు రెడ్డిపల్లి సర్పంచ్ నాగం నర్సా రెడ్డి, అధ్యక్షతన చంద్రబాబు నాయుడు వంచన కార్యక్రమము గురువారం రెడ్డిపల్లి గ్రామములో విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము ఇంటింటికి వంచన చేసిందని తెలిపారు రెడ్డిపల్లి గ్రామంలో ప్రజలను కలుసుకొని మోసపూరిత హామీల తో గెలిచిన కూటమి ప్రభుత్వము పాలనలో సూపర్ సిక్స్ హామీలు అన్నీ అందాయా లేదా అని అడగగా అందలేదని బదులిచ్చారు 14 నెలలుగా హామీలు అమలు చేయ కుండ కూటమి ప్రభుత్వం ప్రజలకు మోసం చేసింద న్నారు. మహిళలకు ఉచిత బస్సు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000, 50 సంవత్స రాల వయస్సు గల వారికి పెన్షన్, ఆడబిడ్డ నిధి ప్రతి మహిళకు 1500 రూపాయలు ఇస్తామని చంద్రబాబు నాయుడు మోసం చేశారని తెలియజేశారు. రైతన్నకు అన్నదాత సుఖీభవ పథకం గత సంవత్సరము 20000 రూపాయలు ఇస్తానని మోసం చేశారు ఈ పథకాలు ప్రజలకు ఇచ్చినంత వరకు ప్రజా పోరాటం చేస్తామని తెలిపారుఈ కార్యక్రమ ములో స్టేట్ వైఎస్ఆర్సిపి జాయింట్ సెక్రెటరీ చిన్నసూరారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు బాలముని రెడ్డి, బద్వేల్ పబ్లిక్ సిటీ బూత్ కన్వీనర్ లక్ష్మీరెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీనర సారెడ్డి, పోన్నపోలు బ్రహ్మానందరెడ్డి, మల్లికార్జున రెడ్డి, నరసింహారెడ్డి, సంద్ర శ్రీనివాస్ యాదవ్, వెంకటేష్ యాదవ్, రమణయ్య యాదవ్, పెంచల్ రెడ్డి, మాజీ డీలర్ కృష్ణారెడ్డి, అట్లూరు సుబ్బరాయుడు మాజీ సర్పంచ్ మునయ్య తది తర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ముంపు పరిహారంపై స్పష్టమైన ప్రకటన చేయాలి

విశాలాంధ్ర-కొండాపురం: గండికోట ప్రాజెక్టు ముంపు నిర్వాసితులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన ముంపు పరిహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టమైన ప్రకటన చేయాలని సీపీఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు, ఏఐటీయూసీ అధ్యక్షులు, ప్రధాన కార్య దర్శి సుబ్బారావు, పి.వెంకటరమణ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జమ్మలమడుగు పర్యటన నేపథ్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గండికోట ప్రాజెక్ట్ ముంపు పరిహారం సమస్య పరిష్కారం అయ్యేలా జమ్మలమడుగు శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి, తెలుగుదేశం ఇంచార్జ్ భూపేష్ రెడ్డిల ద్వారా స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు ప్రయత్నం చేయాలని కోరారు. గండికోట ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల మొత్తం 22గ్రామాలు ముంపు జాబితాలో ఉన్నాయి అని, ఇందులో మొదటి విడత 14గ్రామాలకు 6.75లక్షల ప్యాకేజీ 2017లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందజేశారన్నారు. అనంతరం 2019లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత జగన్‌మోహన్ రెడ్డి రెండో విడత ఏడు గ్రామాలకు 10లక్షల పరిహారం అందజేశారు. కానీ మొదటి విడత 14గ్రామాలకు ఇవ్వాల్సిన 3.25లక్షల ప్యాకేజీ ఇవ్వకుండా నిర్వాసితులను నట్టేట ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడంతో తమకు న్యాయం జరుగుతుందని ఎంతో ఆనందపడ్డారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తయినప్పటికి ముంపు పరిహారం పంపిణీకి ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో నిర్వాసితులు తీవ్ర నిరాశ చెందుతున్నారని పేర్కొన్నారు. ఈ సమయంలో ముఖ్యమంత్రి జిల్లా పర్యటణ నేపథ్యంలో నిర్వాసితులు ముంపు పరిహారంపై ఎలాంటి ప్రకటన వెలువడుతోందినని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని వివరించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఖరారు

మొదటి పేజీ తరువాయి

ఆయనకు అక్కడ స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు, స్వాగతం పలికిన తర్వాత అక్కడి నుంచి రోడ్డు మార్గాన 12.25గం.లకు గూడెంచెరువుకు చేరుకుంటారు. 12.45 వరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అందిస్తారు. 12.50గంలకు గూడెంచెరువులోని ప్రజావేదిక వద్దకు చేరుకుంటారు. 2గంటల వరకు ఆ కార్యక్రమంలో పాల్గొంటారు. 2 నుంచి 2.30వరకు విశ్రాంతి తీసుకుంటారు. 2.30కి బయల్దేరి 2.35కు నానుబాల యల్లప్ప ఫంక్షన్ హాల్ చేరుకొని 3.35 వరకు అక్కడి స్థానిక కేడర్ నేతలతో సమావేశం అవుతారు. అనంతరం తిరిగి జమ్మలమడుగు హెలిపాడ్ వద్దకు 3.40 కి చేరుకొని అక్కడి నుండి 3.45కు హెలిక్యాప్టరులో బయల్దేరి 3.55గంటలకు గండికోట హెలిపాడ్ వద్దకు చేరుకుంటారు. 4గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి 4.05 గంటలకి గండికోట వద్దకు చేరుకుంటాను. అక్కడ ఓబెరాయ్ హోటల్, జార్జ్ వ్యూ పాయింట్, ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం సాయంత్రం 4:35 గంటల నుండి 5:25 గంటల వరకు జెకె రిసార్ట్స్ ఎదురుగా ఏర్పాటు చేసిన స్టేక్ హోల్డర్స్, ప్రాజెక్టు డెవలపర్లతో సమావేశం నిర్వహిస్తారు. 5.30 గంటలకు గండికోటలో బయల్దేరి 5.50కి కడప విమానాశ్రయం చేరుకుంటారు. 6 గంటలకు కడప నుంచి బయలుదేరి 6:40కి గన్నవరం ఎయిర్పోర్ట్‌కు చేరుకునీ.. రాత్రి 7.10 గంటలకు ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

ప్రభుత్వ ఉద్యోగికి పదవి వివరణ తప్పనిసరి

మొదటి పేజీ తరువాయి

ఈ సమావేశానికి అధ్యక్షుని, వహించిన ఇన్చార్జి ఎంపిడిఓ, వీర కిషోర్, ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పదవి వివరణ తప్పనిసరి వారి జాయినింగ్ రిపోర్టులో అధికారులు రాయడం జరుగుతుందని బదిలీలు పదవి వివరణ అధికారులకు తప్పనిసరి ఉంటుందని వారు పేర్కొన్నారు అదేవిధంగా చాట్ల ప్రభాకర్ రావు పంచాయతీ కార్యదర్శిగా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని తమ పదవిని ముగించుకోవడం జరిగిందని ఆయనకు కుటుంబానికి దగ్గర్లో విశ్రాంతి తీసుకోవడం ఆయన ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నామన్నారు. బ్రహ్మం గారి మఠం సోమిరెడ్డి పల్లె మేయర్ పంచాయతీ కావడంతో ప్రజలకు తాను మెరుగైన సేవలను అందించడం అందరి మనసులో మంచి వ్యక్తిగా ఆయన పేరును సంపాదించడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలుగుదేశం సీనియర్ నాయకులు శ్రీ యపురెడ్డి శ్రీనివాసులురెడ్డి యల్లటూరి సాంబశివరెడ్డి పూజ, శివ యాదవ్ మాట్లాడుతూ సోమిరెడ్డి పల్లె పంచాయతీలో ఎప్పుడు సమస్యలే ఉంటున్న చిరునవ్వుతో సమస్యలను పరిష్కరించేవాడని పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఉత్సవాలు లో కూడా ఎలాంటి సమస్యలు లేకుండా బ్రహ్మంగారి ఆరాధన మహాశివరాత్రి ఉత్సవాలలో పరిశుద్ధ పనులను లోపించకుండా ప్రత్యేకంగా శ్రద్ధ చూపించిన ఏకైక అధికారి ప్రభాకర్ రావు అని అలాంటి వ్యక్తి అదే వివరణ పొందడం కొంత బాధాకరమైన అని అయితే ప్రభుత్వ ఉద్యోగులకు తప్పనిసరి ఉంటుందని వారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం, ఏవో మల్లికార్జున, ఇన్చార్జి, ఈవోపీఆర్డి గంపా వెంకటసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, పదవి విరమణ పొందిన వారి బంధువులు కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతిమ సంస్కరణలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండలంలోని తాళ్లమాపురం గ్రామానికి చెందిన తాడిపత్రి శ్రీను అనే వ్యక్తి అనారోగ్యం చేత మరనించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ అహమ్మద్ హుస్సేన్‌ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి గురువారం నాడు ప్రొద్దుటూరులోని హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మెన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ సబహాన్, కృపా అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు రమేష్, ప్రసన్న కుమార్ మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ అమ్మ శరణాలయంలోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే 82972 53484, 91822 44150 అనే నంబర్లకు సంప్రదించాలని కోరారు.

శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి దర్శించుకున్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలందరికి మంచి జరగాలని, ప్రొద్దుటూరు నియోజికవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని వెంకటేవ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరి మీద ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సీ.ఎం సురేష్ నాయుడు, జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీనివాసుల రెడ్డి, నంద్యాల హరినాథ్ రెడ్డి, తలారి పుల్లయ్య, సుధాకర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రేపు శ్రీ బోయకొండమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల కేంద్రం లోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ఎదురుగా అక్కంపల్లి జగనన్న కాలనీలో రేపు శనివారం నుండి బోయకొండమ్మ తల్లి నూతన ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ట, పోతురాజు, సింహ బలిపీఠం, ఎంతో భక్తి శ్రద్దలతో కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు నిర్వాహకులు అంజినేయ తెలి పారు. శని వారం ఉదయం వేద పండితులు శ్రీ వీరబ్ర హ్మేంద్రస్వామి శైవాగమ వేద పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రహ్మంగా రిమఠం అ ప్పసముద్రం శంకరాచార్యులు వారిచే గణపతి పూజ, యాగశాల ప్రవేశం, మృత్య గ్రహణం, కలశస్థాపన, సాయంత్రం ప్రదోషకాల పూజలు, కుంకుమార్చన, అభి షేకం, వేద పారాయణం, 3వ తేదీ ఆది వారం ఉదయం వేద పారాయణం, జలాది వాస షోడ షోప చార పూజలు లక్ష్మీదుర్గ చండీహోమములు, మంగళహారతి, సాయంత్రం 4గంటలకు అమ్మవారి గ్రామోత్సవం మూలమంత్ర హోమములు, రాత్రి అమ్మవా రికి ధాన్య దివానము సయ్య దివానము పుష్ప దివాసనంనారికేళ కుష్మ దంబలి తీర్థ ప్రసాదాలు అందజేస్తారని 4వ తేదీ సోమ వారం ఉదయం 6 గంటలకు వాస్తుపూజ, గర్త పూజ, యంత్ర పూజ, యంత్ర స్థాపన, 8గంటల నుండి సూర్యం ద్రా లక్ష్మీ దుర్గ సరస్వతి కళాన్యాసము ప్రాణ ప్రతిష్ట, దేవాలయ ప్రవేశము, అమ్మవారి పూజ, అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

5న విద్యుత్ భవన్ వద్ద ఆందోళన

విశాలాంధ్ర-కడప రూరల్: స్మార్ట్ మీటర్ల దారిదోపిడి విధానంపై రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన త ర్వాత మాట తప్పిందని ప్రజాసంఘాలు రా ష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఆగస్టు 5న విద్యుత్ భవన్ ఎస్ఇ కార్యాలయం వద్ద జ రుగు ఆందోళనలో కార్మికవర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని రైల్వే గూడ్స్ షెడ్ హమాలి వర్కర్స్ యూనియన్ ఏఐటి యుసి అధ్యక్ష కార్యదర్శులు బాదుల్లా మహ బూబాషాలు విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక కడప రైల్వే స్టేషన్ ఆవరణలో గూడ్స్ షెడ్ యూనియన్ కార్యాలయంలో కరపత్రా లు విడుదల చేయడం జరిగింది. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కాలంలో ప్రతిపక్షంలో వుండగా స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పిలుపుని చ్చారని ఇప్పుడు మాట మార్చి పని చేస్తున్న డిజిటల్ మీటర్లను తొలగించి ప్రజల కళ్ళుగప్పి ఆదాని స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారనీ ఆరోపించారు. స్మార్ట్ మీటర్ల దారిదోపిడి విధానంపై రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మడమ తిప్పింది. ప్రతిపక్షంలో వుండగా స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు ఇప్పుడు మాట మార్చి పని చేస్తున్న డిజిటల్ మీటర్లను తొలగించి ప్రజల కళ్ళుగప్పి స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు. విద్యుత్ పంపిణీ ప్రైవేటీకరణ, ఉచిత విద్యుత్ పథకాల తొలగింపు, పేదలకు తక్కువ రేటుకి విద్యుత్ అందించే క్రాస్ సబ్సిడీ విధానం రద్దు, అందరికీ ఒకటే శ్లాబ్, స్మార్ట్ మీటర్లు బిగించాలని బడా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టి ప్రైవేటీకరణకు ఇది ఒక మెట్టు దీని పేరే ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ సెల్ఫోన్ తరహాలో ముందుగానే డబ్బు చెల్లించి చార్జింగ్ చేయించుకుంటేనే కరెంటు వస్తుంది. అలానే ఏనాడూ మనం చూడని విధంగా పగలు ఒక రేటు, రాత్రి ఒక రేటు, వేసవి కాలం ఒక రేటు, చలికాలం మరొక రేటు వసూలు చేస్తారు. సాయంత్రం 6 గంటల నుండి 10 గంటల మధ్య ఎక్కువ కరెంటు వినియోగిస్తారు కాబట్టి ఆ సమయంలో మరింత ఎక్కువ చార్జీలు వసూలు చేయటానికే ఈ మోసపూరిత విధానం అన్నారు. కరెంటు చార్జీలు పెంచేది లేదని బాదుడు ఆపుతామని గద్దెనెక్కిన టిడిపి కూటమి ప్రజలను మోసం చేసిందని అధికారంలో ఉన్న ఈ సంవత్సర కాలంలో వినియోగదారులపై రూ.15,485 కోట్ల సర్దుబాటు చార్జీల భారం మోపిందని ఇది కాక 4 రకాల అదనపు సర్దుబాటు చార్జీలు 2019, 22, 23, 25 సంవత్సరాల్లో ట్రూ అప్, ఎఫ్.పి.పి.సి.ఏ చార్జీల కింద ప్రభుత్వం భరించాల్సిన చార్జీలను వినియోగదారులపై అదనంగా కోట్ల రూపాయలలో బాదుతున్నారు. ఆ విధంగా అసలు బిల్లు కంటే కొసరు బిల్లు ఎక్కువై వినియోగదారులు లబోదిబోమంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్ల దోపిడీ వ్యతిరేకంగా ఆగస్టు 5న ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన నిరసన ఆందోళన లో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే గూడ్స్ షెడ్ హమాలి యూనియన్ నాయకులు పాల్ శ్రీను చిన్న ఓబులేసు నాగేంద్ర గంగయ్య సూరి సుబ్బారామ్ రంగనాయకులు పాల్గొన్నారు.

భార్యపై భర్త హత్యాయత్నం

విశాలాంధ్ర-మదనపల్లె: అనుమానం పెను భూతమై భార్యను కత్తితో పొడిచి హత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన గురువారం మదనపల్లె మండలంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. మదనపల్లె బసినికొండలో కాపురం ఉంటున్న కులాయి నాయక్ తన భార్య ఆర్.సుజాత భాయి(36) అదే ప్రాంతానికి చెందిన మరో వ్యక్తితో సన్నిహితంగా ఉంటున్నట్లు గుర్తించాడు. భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్నాడు. తను బయటికి వెళ్లి ఇంటికి వచ్చేలోపు భార్య ఎవరితోనో ఫోన్లో మాట్లాడుతుండడంతో ఆవేశానికి లోనై కత్తితో దాడి చేసి గొంతు, దొక్కలో పొడిచి హత్యా యత్నానికి పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు అడ్డుకుని తీవ్రంగా గాయపడిన బాధితురాలిని వెంటనే స్థానిక జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

3న ఐటీఐలో జాబ్ మేళా

విశాలాంధ్ర-లింగాల: లింగాల ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో వచ్చే ఆగస్టు 3వ తేదీ ఆదివారం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రసన్న రాణి తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో పలు కార్పొరేట్ సంస్థలు పాల్గొననున్నాయని, ఇప్పటికే ఐటీఐ కోర్సులు పూర్తిచేసిన అభ్యర్థులు తమ ట్రేడుల ప్రకారం ఇందులో పాల్గొని ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు అవసరమైన ధ్రువపత్రాలతో హాజరై ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు.

మాస కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయంలో ఈనెల ఆరో తేదీన శ్రీ మాత మాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి, మాస కళ్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆ కళ్యాణ మహోత్సవానికి హాజరు కావాలని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్‌కు ప్రత్యేక ఆహ్వానం పత్రికను ఆయన నివాసంలో, బ్రహ్మంగారిమఠం ఆలయ, దివంగత మఠాధిపతులు కుమారులు వెంకటాద్రి స్వామి, దత్తాత్రేయ స్వాములు మర్యాదపూర్వకంగా కలిసి సాలువుతో పూలమాలతో సత్కరించి వారిని ఆహ్వాన పత్రిక అందజేశారు. వారు మాట్లాడుతూ భూత భవిష్యత్ వర్త కాలాన్ని జరిగింది జరగబోయేది భక్తులకు తెలియజేసిన కాలజ్ఞాని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ధర్మపత్ని శ్రీ మాత గోవింద మాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారి కళ్యాణం వైభవంగా నిర్వహించడం జరుగుతుందని హాజరుకావాలని వారు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ ప్రాంతాల రాష్ట్రాల నల్ల మూల నుండి వస్తున్న భక్తులు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాలని ఆయన సొంత మండలం బ్రహ్మంగారిమఠంలో ఉండడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని ఈ కళ్యాణ మహోత్సవానికి హాజరై ఎందుకు చూస్తామని వారికి తెలిపారు.

సేవలందించిన వారికి కృతజ్ఞతలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: జిల్లా పట్టు పరిశ్రమశాఖ అధికారిగా ఉన్నతాధికారులు మన్ననలు పొందేలా సేవలు అందించేందుకు తమవంతుగా సహకారం అందించిన వారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా కడపలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 34 సంవత్సరాలపాటు పట్టు పరిశ్రమశాఖలో సేవలు అందించానని తెలిపారు. తన ఉద్యోగ జీవితంలో రైతులకు అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. పట్టు పరిశ్రమకు సంబంధించి ఎప్పటికప్పుడు సూచనలు అందిస్తూ పట్టు సాగు చేపట్టిన వారిని ప్రోత్సహించడం ఉద్యోగ జీవితంలో సంతృప్తి ఇచ్చిందన్నారు. జిల్లా పట్టు పరిశ్రమశాఖ అధికారిగా తాను అన్ని విధాల తోడ్పాటు అందించిన కార్యాలయ అధికారులు, సిబ్బంది, పట్టు రైతులకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం కార్యాలయ ఉద్యోగులు మాట్లాడుతూ శ్రీనివాసులురెడ్డి శేష జీవితం ఆయురారోగ్యాలతో, ఐష్టైశ్వర్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమశాఖ అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దారి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-గాలివీడు: మండల పరిధి తూముకుంట గ్రామం సోలార్‌లో పశువులు వెళ్లే దారి సమస్యను తాసీల్దార్ భాగ్యలత, ఎస్సై రామకృష్ణ, సోలార్ డీఈ శివశంకర్ నాయుడుతో కలిసి పరిష్కరించారు. గురువారం వారు క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులకు సంబంధించిన పశువులు అడవికి వెళ్లేందుకు దారి ఇవ్వాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని సోలార్ అధికారులకు సూచిస్తూ దారి సమస్యను అక్కడికక్కడే పరిష్కరించారు. భవిష్యత్తులో ఎప్పుడే గానీ దారి సమస్యలు తలెత్తేలా ఆటంకం కలిగించవద్దని హెచ్చరించారు.

మండల సిపిఐ కార్యదర్శిగా అమీర్‌బాష

విశాలాంధ్ర-సింహాద్రిపురం: మండల పరిధిలోని అంకాలమ్మ గూడూరులో ఉన్న స్థానిక కళ్యాణ్ మండపం నందు గురువారం నాడు భారత కమ్యూనిటీ పార్టీ సిపిఐ మండల కార్యదర్శిగా కొరవగుంట పల్లి గ్రామానికి చెందిన అమీర్ భాషను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో చాలామంది కామ్రేడ్లు తన జీవితాలను త్యాగం చేశారన్నారు. ఎంతో చరిత్ర కలిగిన ప్రజా సమస్యల పరిష్కార కోసం పార్టీలో పని చేయడానికి ముందుకు రావడం దేవగత కామ్రేడ్ కే వి నాగిరెడ్డి పొన్న తోట వెంకటరెడ్డి వారు అందరూ ఈ మండల వాసులే పార్టీలో పని చేయుడుకు యువకు లకు ముందుకు రావడం ఎంతో సంతోష తగ విషయం అన్నారు. కొరగుంటపల్లి గ్రామానికి చెందిన అమీర్ భాష మండల కార్యదర్శిగా, సభ్యులుగా అనిల్, అంకన్న, రామ్మోహన్, సురేష్, వినయ్, ఈశ్వరయ్య, మారుతికుమార్, వీరిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు, సహాయ కార్యదర్శి బ్రహ్మం, జిల్లా సమితి సభ్యులు ఈశ్వరయ్య పాల్గొన్నారు.

బాబు "స్మార్ట్" దోపిడీ "మీటర్లు"

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీఖాన్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ సారథి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కరెంటు చార్జీలు పెంచబోమని ఒకవైపు ప్రకటన చేస్తూ, మరోవైపు నిర్బంధంగా స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తూ పరోక్షంగా ప్రజలను దోపిడీకి గురి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ విమర్శించారు. కడపలోని తన కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు స్మార్ట్ కానీ, దోపిడీ మీటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో సుమారు రెండు కోట్ల మేర స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. స్మార్ట్ మీటర్ల ద్వారా యూనిట్ ధర రెండు రూపాయల పది పైసల నుంచి ఏడు రూపాయల వరకు పెరగనున్నట్లు విమర్శించారు. ఈ ఆర్థిక భారం ప్రజల నెత్తిన వేయడం దారుణమన్నారు. గత వైసిపి ప్రభుత్వం కరెంటు చార్జీల రూపంలో 32 వేల కోట్ల రూపాయలు అదనంగా ముక్కు పిండి వసూలు చేసిందని ఆరోపించారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం 72 వేల కోట్ల రూపాయలు ఈ స్మార్ట్ మీటర్ల ద్వారా దోపిడీకి పాల్పడుతోందని విమర్శించారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సంయుక్తంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా తన స్నేహితుడు అదానీ గ్రూపు నకు ఈ స్మార్ట్ మీటర్ల కాంట్రాక్టు అప్పగించారన్నారు. అందువల్ల అదాని కంపెనీకి 3 లక్షల కోట్ల రూపాయలు లాభాలను ఆర్జించే దిశగా దేశవ్యాప్తంగా చర్యలు చేపట్టడం శోచనీయమన్నారు. ఈ విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల నెత్తిన స్మార్ట్ మీటర్ల రూపంలో లక్షల కోట్లు, వేల కోట్లు దోపిడీకి ప్రణాళిక రచించి అమలు చేస్తున్నాయని విమర్శించారు. ఈ దోపిడీకి ప్రయత్నిస్తున్న కూటమి ప్రభుత్వం, కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వాన్ని ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పేందుకు సిద్ధమయ్యారని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి ఈ నిలువు దోపిడీని అరికడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగను ఆశించిన పచ్చ దోమ



విశాలాంధ్ర-యర్రగుంట్ల: ఎర్రగుంట్ల మండలంలోని సుంకేసుల గ్రామంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డి వేరుశనగ పంట పొలాలను పరిశీలించడం జరిగింది. వేరుశనగ పంటలో పచ్చదోమ ఆశించి ఆకులు చివర్ల ఎరుపుగా కాలినట్లు కనిపిస్తుంది అని తెలిపారు. వేరుశనగ పంటలో ఎకరాకు 20 చొప్పున పసుపు, నీలం రంగు జిగురుట్టలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలియజేశారు. వేరుశనగలో పచ్చ దోమ నివారణకు గాను ఇమిడా క్లోప్రిడ్ 0.4 ఎంఎల్ లీటర్ నీటికి 13:0:45 ను 1 కేజీ ఎకరాకు పిచికారి చేయాలని తెలియచేశారు. రైతులు తప్పనిసరిగా జిప్సంను ఎకరాకు 200 కేజీల చొప్పున వేరుశనగ పంటలో తప్పనిసరిగా వినియోగించాలని తెలిపారు.

ఈ-పంట నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర-సింహాద్రిపురం: పంటల సాగు వివరాలను ఈ పంట నమోదు రైతులు చే సుకోవాలని మండల వ్యవసాయ అధికారి కళ్యాణ్ కుమార్ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి విపత్తులతో పంటలు దెబ్బతిని నష్టాల బారిన పడే రైతులకు అండగా కేంద్ర ప్రభుత్వం 2016లో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పిఎంఎఫ్బివై) వాతావరణ ఆధారిత పంటల ఆర్డబ్ల్యూఐఎస్ బిఎస్బి పథకాలను అందుబాటులోకి తెచ్చింది ఆయా పథకాల కింద పండించిన పంటలకు బీమా చేయడం ద్వారా తక్కువ ప్రీమియంతో రైతులు ఆర్థిక నష్టాలను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు పంటల బీమా కోసం ప్రభుత్వం ఆయా కంపెనీలతో ఒప్పందం చేసుకుంటుంది చెల్లించాల్సిన ప్రీమియం లో రైతు వాటాగా 1:5% వరకు పంటల రకాన్ని బట్టి చెల్లిస్తే సరిపోతుంది మిగతా ప్రీమియం ప్రభుత్వం చెల్లిస్తుంది పంటల బీమాలో పెరుగుతున్న పెట్టుబడి వేయాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు తమ పంటలకు బీమా చేయించడం మేలని మండల వ్యవసాయ అధికారి కళ్యాణ్ కుమార్ సూచిస్తున్నారు. భీమ నమోదు జూలై 31వ తేదీ ఆకరు తేదీగా నిర్ణయించారు అని తెలిపారు. మండలంలో గ్రామాలలో సముకుత తెలిపిన రైతుల నుంచి ఈ క్రాఫ్ నమోదు పూర్తి చేశారన్నారు.

గిట్టుబాటు ధరల కోసం రోడ్డెక్కిన బొప్పాయి రైతులు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: ఉద్యాన రైతులు సాగు చేసిన బొప్పాయి పంటను కన్న బిడ్డలా చూసుకున్న బొప్పాయి ధరను దళారీలు ఏకంగా కేజీ 7 రూపాయలకు తగ్గించడంతో ఓర్చుకోలేక రైతులు కడుపు మండి గురువారం ఉదయం రైల్వేకోడూరు, చిట్వేల్, ఓబులవారిపల్లి, పుల్లంపేట, పెనగలూరు, రాజంపేట తదితర ప్రాంతాల నుంచి 1000 మంది రైతులు తరలి వచ్చి రోడ్డెక్కి జాతీయ రహదారిపై మంటలు వేసి తీవ్ర నిరసన తెలిపారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ బొప్పాయి ధరల విషయంలో ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకుపోయినా స్పందించ కుండా నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు రైతుల కడుపు మండి రోడ్డెక్కెరన్నారు. రైతుల బ్రతుకులు రోడ్ల పాలౌతున్నాయన్నారు. ఏడాది పొడవునా రైతులు శ్రమించి పండించిన బొప్పాయి పంటకు వ్యాపారులు,దళారీలు కుమ్మక్కై బొప్పాయి ధరలు తగ్గించి రైతులను నిలువు దోపిడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా రైతుల తలరాతలు మారలేదన్నారు. బొప్పాయి రైతులకు గిట్టుబాటు ధరలు లేక తీవ్రంగా అన్యాయం జరుగుతుందని అయిదు రోజుల క్రితం రైతులు రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవి దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు.అయినా స్పందన లేదని ఆవేద వ్యక్తం చేశారు. దళారీలు, వ్యాపారులు కుమ్మక్కై రైతులను చేస్తున్న మోసాలను జిల్లా కలెక్టర్, మార్కెటింగ్ శాఖ అధికారులు స్పందించి అరికట్టక పోతే రైతులు తీవ్రంగా నష్టపోయి ఆత్మహత్యలు చేసుకోవాల్సి వస్తుందన్నారు.సబంధిత మార్కెటింగ్ విజిలెన్స్ అధికారులు స్పందించి దళారీలు, వ్యాపారులు కుమ్మక్కై చేస్తున్న మోసాలను అరికట్టి బొప్పాయి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

చంద్రగిరి బాలికల జూనియర్ కళాశాలకు కంప్యూటర్ల వితరణ

విశాలాంధ్ర-పీలేరు: చంద్రగిరి బాలికల జూనియర్ కళాశాలకు ప్రముఖ పారిశ్రామికవేత్త ఏఎంఎంసి టిఐఎస్ సంస్థ సీఈవో, దాత ప్రదాత సంఘ సేవ సంస్కర్త డాక్టర్ డి దశరథ్ రెడ్డి 15కంప్యూటర్లను వితరణ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి మరియు ప్రాంతీయ విద్యాశాఖ అధికారి రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో కళాశాల అధ్యాపకులు దాత దశరథ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఆయనకు ప్రత్యేకంగా పుష్పగుచ్చ మిచ్చి శాలువాతో కప్పి ఘనంగా సత్కరించడం జరిగింది దశరథ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పోటీ ప్రపంచంలో విద్యా ప్రమాణాలను ఇంకా పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు ఇందులో భాగంగా రానున్న యుగంలో కూడా కంప్యూటర్ తోనే పని ఉంటుంది కాబట్టి అందులోని అంశాలు మెలుకువలు ప్రతీది క్షుణ్ణంగా పరిశీలించి నేర్చుకుని విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు ఉమ్మడి జిల్లాలో చంద్రగిరి చంద్రగిరిలో బాలికల జూనియర్ కళాశాలలో దాదాపు 900మంది విద్యార్థినిలు విద్యను అభ్యసిస్తున్నారంటే ఇక్కడ క్రమశిక్షణ మంచి అలవాట్లు మెరుగైన విద్య అనుభవ మైనటువంటి అధ్యాపకులు సంయుక్తంగా ఉండడం వల్లే కళాశాల అభివృద్ధి జరిగిందని ఆయన పేర్కొన్నారు. కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

పెరటి తోట వారిని అభినందించిన కమిషనర్

విశాలాంధ్ర-బద్వేలు: బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో 34 వార్డు రాజు గారి వీధిలో ఉండే రాగే. శివమ్మ పెంచిన పెరటి తోటను చూసి మున్సిపల్ కమిషనర్ అభినందించి సన్మానించిన కమిషనర్ నరసింహ రెడ్డి ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెరటి తోటవలన ప్రయోజనాలు అనేకము ఉపయోగాలు ఉన్నాయన్నారు. కేవలం కూరగాయలు పండ్లు పూల తోటలో పెంచడానికి మాత్రమే కాకుండా మానసిక శారీరక ఆరోగ్యానికి ఉపయోగపడుతుందని అన్నారు పెరటి తోట పర్యావరణానికి ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు.

విద్యార్థినిలు నిర్దిష్ట స్థాయి విద్యను అభ్యసించాలి

- ఆర్ఐఓ రాజశేఖరరెడ్డి వెల్లడి

విశాలాంధ్ర-పీలేరు: విద్యార్థినిలు నిర్దిష్ట స్థాయి విద్యను అభ్యసించాలని ఆర్ఐఓ రాజశేఖరరెడ్డి వెల్లడించారు. అయన మాటలాడుతూ దాత దశరద రెడ్డి తమ కళాశాలకు కంప్యూటర్స్ బహూకరించిందుకు అభినందనలు తెలుపుతు విద్యాభ్యాసంఅనేది విద్యనభ్యసించే ప్రక్రియను లేదా చదువుకునే సమయాన్ని సూచిస్తుందనారు.. ఇది ఒక వ్యక్తి జ్ఞానాన్ని, నైపుణ్యాలను, అవగాహనను పెంచుకునే ఒక నిరంతర ప్రక్రియఅని తెలిపారు. విద్యార్థులు ఒక నిర్దిష్ట స్థాయి విద్యను అభ్యసించిన తర్వాత తెలుసుకోవలసిన, చేయగలగవలసిన విషయాలు, నైపుణ్యాలు. ఇవి విద్యార్థులు ఏమి నేర్చుకోవాలి, ఏ నైపుణ్యాలు సాధించాలి అనే దానిపై మార్గదర్శకాలుగా పనిచేస్తాయని తెలిపారు. విద్యా ప్రమాణాలు విద్యార్థులు తమ విద్యలో ఏ స్థాయికి చేరుకోవాలి అనే స్పష్టమైన అవగాహనను అందిస్తాయని తెలిపారు. అధ్యాపకులు తమ బోధనను విద్యార్థుల అభ్యసన లక్ష్యాలకు అనుగుణంగా మార్చుకోవడానికి ఇవి సహాయపడతాయని తెలిపారు.అందుకే చంద్రగిరి బాలికల జూనియర్ కళాశాలలో అధ్యాపకుల సమిష్టి కృషితో ప్రతి ఏడాది తమ కళాశాలలో స్టేట్ ర్యాంక్ సాధిస్తున్నారని పేర్కొన్నారు. వారికీ ప్రోత్సాహకాలు కూడా అందిస్తున్నామని తెలిపారు.తమ కళాశాలకు కంప్యూటర్స్ వితరణ ఇవ్వడమే కాకుండా, ఆడిటోరియం కూడా నిర్మాణానికి దాత దశరథ్ రెడ్డి ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ స్కీమ్‌ను సద్వినియోగం చేసుకోండి

- కమిషనర్ శేషఫణి

విశాలాంధ్ర-యర్రగుంట్ల: రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన ఎల్.ఆర్.ఎస్ స్కీమ్ ను ఎర్రగుంట్ల నగర పంచాయతీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ శేషఫణి కోరారు. ఈ ఏడాది జూన్ 30వ తేదీకి ముందు వేసిన లే ఔట్లను ఈ స్కీమ్ ద్వారా క్రమబద్ధీకరించుకోవచ్చునని వివరించారు. ప్లాట్ విలువ ఆధారంగా రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. 10శాతం మేర ఓపెన్ స్పేస్ లేకపోతే 14శాతం అదనంగా వసూలు చేయాల్సి ఉంటుందన్నారు. జూన్ 30వ తేదీ నుండి 90రోజుల లోపు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రభుత్వం ప్రత్యేకంగా వెసులుబాటు కల్పించిందని శేషఫణి వివరించారు. ఇతర వివరాలకు నగర పంచాయతీ కార్యాలయంలోని పట్టణ ప్రణాళిక విభాగం (టౌన్‌ప్లానింగ్) అధికారులను సంప్రదించాలని కమిషనర్ సూచించారు. జూన్ 30వ తేదీకి ముందు ఎటువంటి అనుమతులు లేకుండా వేసిన లేఅవుట్ల యజమానులతో పాటు సదరు లే అవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వంశపార్య పర్య వస్తున్న ఆస్తులను ఇవ్వకుండా మోసం చేస్తున్నారు..

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: నగరంలోని పాతగడప మామిడి వీధిలో తమ పూర్వీకుల ఇంటి స్థలంలో తనకు తెలియకుండా నా అన్న, ఆయన కుమారులు ఇల్లు కట్టుకుని అనుభవిస్తూ ఉన్నారని, తనకు రావాల్సిన ఆస్తిని ఇవ్వకుండా మోసం చేశారని బాధితుడు మీసాల మనోహర్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా తల్లిదండ్రుల ఆస్తులను తనకు దక్కకుండా అక్రమంగా మాయన్న, ఆయన కుమారులు దోచుకున్నారని చెప్పారు. పొలములో కూడా భాగం ఇవ్వకుండా ఆన్లైన్ చేర్చుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి తనకు రావలసిన ఆస్తులను ఇప్పించాలని వేడుకున్నారు.

విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగిస్తే ఉద్యమం తప్పదు

- ఆదానితో విద్యుత్ ఒప్పందాలు విరమించుకోవాలి
- విద్యుత్ చార్జీల పెంపును వెంటనే విరమించుకోవాలి
- ఆగస్టు 5న జిల్లా వ్యాప్తంగా నిరసనలు
- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ప్రసాద్

విశాలాంధ్ర-జమ్మలమడుగు: విద్యుత్ చార్జీ లు పెంచినా, స్మార్ట్ మీటర్లు బిగించినా ప్రజా ఉద్యమం తప్పదని స్మార్ట్ మీటర్లను ఎక్కడి కక్కడ పగలగొడతామని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నియోజకవర్గ కార్యదర్శి ప్రసాద్ అన్నారు. స్థానిక ఎన్జీవో సందు కర పత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబా బు నాయుడు విద్యుత్ సంస్కరణ నేనే తెచ్చానని సంకలగుద్దుకోవడం కాదు ఆ సంస్కరణలు ప్రజల పైన పెను భారాలుగా మారుతున్నాయన్నారు. గతంలో విద్యుత్ సంస్కరణలు విద్యుత్ చార్జీలు పెంచడంతో ప్రజా తిరుగుబాటుతో ప్రభుత్వం కూలిపోయిందని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సెకి, ఆదానితో చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, విద్యుత్ ఒప్పందాలు అన్ని రద్దు చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే అలాగే కొనసాగించడం ఏమిటని వారు ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్ బిగించడం ఎంతోమంది విద్యుత్ వెలుగుల నుండి దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు రైతులు అధిక ధరలు చెల్లించలేక వ్యవసాయం మానుకునే స్థితి వస్తుందన్నారు. విద్యుత్ వినియోగించుకోవడం ప్రతి పౌరుడి హక్కుగా ఉన్న సమయంలో స్మార్ట్ మీటర్లు బిగించడం అంటే ప్రజల ప్రాథమిక హక్కులు కాలరాయడమే అన్నారు. స్మార్ట్ మీటర్ అంటే మొబైల్ లాంటిదే అని ముందు రీచార్జ్ చేసుకుంటే విద్యుత్ సరఫరా ఉంటుంది లేకపోతే సరఫరా నిలిపివేస్తారని దీంతో మొత్తం చీకటిమయమయ్యే ప్రమాదం ఉందన్నారు. అంతేకాకుండా విద్యుత్ సంస్కరణల పేరుతో విద్యుత్తు ఉత్పత్తి, పంపిణీ,సరఫరా సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు దారా దత్తం చేసే ప్రయత్నం చేస్తున్నారని దీంతో విద్యుత్తు చార్జీలపై ఎటువంటి నియంత్రణ ఉండదని ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు కొనుగోలు చేస్తారన్నారు. విద్యుత్ సరఫరా చేయడం కోసం ఊర్లను, ప్రాంతాలను జిల్లాలను ఒక్కొక్కరు కొనుగోలు చేస్తారని ఒక్కొక్కరు ఒక్కొక్క ధర నిర్ణయిస్తారని ఇటువంటి పరిస్థితి ప్రజలకు, రైతులకు తీవ్రమైన ఆర్థిక పెనుభారంగా మారుతుందని అంతేకాకుండా విద్యుత్ చార్జీల పేరుతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తారని వారు ఆవేదం వ్యక్తం .చేశారు విద్యుత్ ప్రైవేట్ ఈకరణకు వ్యతిరేకంగా స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలు చైతన్యవంతులై పోరాటం చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని విద్యుత్ సంస్థలలో ఆదాని ఒప్పందాలు రద్దు చేయాలని ఆగస్టు 5న జిల్లా వ్యాప్తంగా నిరసనలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాలలో ప్రజలు రైతులు భాగస్వామ్యం కావాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకుడు దండు రవి పట్టణ కార్యదర్శి రాంప్రసాద్ నాయకులు నాగేంద్ర విజయ్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ మోసం గ్యారంటీ

విశాలాంధ్ర-బద్వేలు: మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు వల్లెరవారిపల్లెలో "బాబు షూరిటీ – మోసం గ్యారంటీ" అనే నినాదంతో చంద్రబాబు మేనిఫెస్టోను రీకాల్ చేసే కార్యక్రమం మున్సిపాలిటీ అధ్యక్షులు గుర్రంపాటి సుందరరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి గుర్రంపాటి కృష్ణారెడ్డి, బూత్ కన్వీనర్లు బెల్లం సుబ్బారెడ్డి, ఆలా చెంచయ్య, బండి వెంకటసుబ్బయ్య, పల్లెం సుబ్బారెడ్డి, గుర్రంపాటి పోలిరెడ్డి, రాజారెడ్డి, బెల్లం భాస్కర్ రెడ్డి, అనకర్ల వెంగయ్య, కమ్మ చిన్న కొండయ్య అనకర్ల శ్రీనివాసులు, అనకర్ల వెంకట రమణ, గొత్తల వెంకటసుబ్బయ్య, ఉల్లి నరసింహులు, మద్దిబోయన నాగరాజ ఇతర వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

బస్ షెల్టర్ఇలా.. వేచి ఉండేది ఎలా..?

- కొరవడిన అధికారుల పర్యవేక్షణ

విశాలాంధ్ర-సింహాద్రిపురం: మండలంలో ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బస్సు సెంటర్లు అద్వానంగా మారాయి. పది కాలాల పాటు పదిలంగా ఉండాల్సిన నిర్మాణాలు పట్టుమని పది రోజులకే క్షేత్రస్థాయిలో దెబ్బతింటున్నాయి. అధికారుల పర్యవేక్షణ కొరవడం కాంట్రాక్టర్ల నాసిరకంగా పనులు చేయడంతో లక్షరాది రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది నిర్మాణం అనంతరం వాటి నిర్వాహన పట్టించుకోకపోవడంతో పిచ్చి మొక్కలు పెరుగుతున్నాయి క్రమమైన నిర్మాణాలు ఎందుకు పనికిరాకుండా పోతున్నాయి సింహాద్రిపురం మండల పరిధిలో ఏర్పాటు చేసిన బస్ షెల్టర్ ఇందుకు నిదర్శనం ప్రయాణికులు విద్యార్థుల సౌకర్యార్థం బస్సు షెల్టర్లు నిర్మించారు. అప్పట్లో ప్రభుత్వం విద్యార్థుల సౌకర్యార్థం బస్సు షెల్టర్లో నిర్మించారు. ఒక్కొక్క బస్సు షెల్టర్కు దాదాపు 4.50లక్షలు ఖర్చు చేశారు వీటిలో చవారిపల్లి, సుంకేసుల తదితర గ్రామ పరిసరాలలో బస్సు షెల్టర్లు ఉన్నాయి వీటిని 2020 నిర్మించారు ప్రస్తుతం అవి శిథిలావస్థకు చేరుకున్నాయి. ఎందుకు కారణం నాసిరకంగా పనులు చేయడమేనని ఆరోపణలు ఉన్నాయి. సుంకేసుల గ్రామంలో ఏర్పాటు చేసిన బస్ షెల్టర్ పైకప్పు పూర్తిగా దెబ్బతినింది. ప్రస్తుతం వర్షాకాలంతో ప్రయాణికులు కానీ, విద్యార్థులు కానీ, బస్సు కోసం వేచి ఉండే సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే చవారిపల్లి గ్రామంలో ఉన్న బస్సు షెల్టర్లు పూర్తిగా పైకప్పు లేదు. ఈ క్రమంలో చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. బస్ షెల్టర్ వద్ద నిలవడం లేని పరిస్థితి. కేవలం కాంటాక్ట్ లబ్ధి కోసమే వాటి నిర్మాణాలను చేపట్టారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన బస్సు షెల్టర్లు అధ్వానంగా మారాయి. వీటి నిర్మాణం చేపట్టిన కొన్ని నెలలకే బస్సు షెల్టర్లు ఏర్పాటుచేసిన పైకప్పు పూర్తిగా లేదు వివిధ ప్రాంతాలకు వెళ్లేవాళ్లు బస్ కోసం ఇక్కడికి వచ్చే విద్యార్థులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు ఎండకు వానకు ఇబ్బందులు పడుతున్నారు ఉపయోగం లేని పరిసరాలలో బస్సు షెల్టర్లు ఏర్పాటు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు కీలకమైన బస్టాప్ బస్టాండ్లు ప్రదేశాలలో బస్సు షెల్టర్ ఏర్పాటు చేయకపోవడంతో నేడు ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు ఉన్నతాధికారులు పర్యవేక్షణ కొర వడంతో గుత్తేదారులు నాసిరక పనులు చేపట్టారని నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపణలున్నాయి.

ఈశ్వరీదేవి మఠం ఆలయ నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: బ్రహ్మంగారి మఠంలో వెలసినటువంటి జగన్మాత ఈశ్వరీ దేవి మఠం ఆలయనికి పనుల కునిర్మాణానికి మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి సమక్షంలో ఈశ్వరీ దేవి ఆలయ మఠాధిపథులు వీరశివ కుమార స్వాముల వారికి, కార్య నిర్వాహక అధికారి జగన్మోహన్ రెడ్డి సమక్షంలో బ్రహ్మం గారిమఠం మండల అగ్రహారం గ్రామ వాస్తవ్యులు టీడీపీ మండల యువనాయకులు కానాల మల్లికార్జున రెడ్డి, వారి ధర్మ పత్ని కానాల మాధవి రెడ్డిల చేతుల మీదుగా పది లక్షల రూపాయల భారీ విరాళాన్ని అందించడం జరిగింది. ఆలయ మఠాధిపతులు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ను మరియు టిడిపి మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి వారి సతీమణి కానాల మాధవి రెడ్డిలను ఘనంగా సన్మానించారు. నాగయ్య, లగసాని గంగరాజు, మస్తాన్, గుజ్జు రామాంజనేయులు, పుట్టాల శివ యాదవ్, యర్ర నాగు ఓబయ్య, నాగిపోగు మధు తదితరులు పాల్గొన్నారు.

నగర ప్రజలు చెత్త ఎక్కడ పడితే అక్కడ పడేయవద్దు

- కమిషనర్ మనోజ్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరం పరిశుభ్రంగా ఉండాలంటే చెత్త ఎక్కడ పడితే అక్కడ వెయ్యకూడదని కడప నగర పాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి అన్నారు. గురువారం మార్నింగ్ విసిట్లో భాగంగా 42వ డివిజన్ రవీంద్రనగర్ను విజిట్ చేశారు. అందులో భాగంగా శానిటేషన్ సెక్రటరీలకు క్లాప్ వెహికల్ ప్రతి ఇంటికి వెళ్లవలసిందిగా క్లావికల్ వాయిస్ ప్రజలకు మెరుగైన సేవలు అందించవలసిందిగా శానిటేషన్ సెక్రటరీలకు ఆదేశించారు. అలాగనే రోడ్డుపైన చెత్త పాడిన ఎప్పటికప్పుడు తొలగించి వాటిని పరిశుభ్రంగా ఉంచవలసిందిగా ఆదేశించారు 42, 43, 44, 47 డివిజన్లకు సంబంధించిన చెత్త పాయింట్ పరిశీలించారు. అలాగనే అన్న క్యాంటీన్లో పరిశుభ్రంగా ఉండవలసిందిగా టోకెన్ జారీ చేసే విషయంలో క్యూ పద్ధతి మరియు క్లీనింగ్ వీటిని పరిశీలించడం జరిగింది. భోజనం రుచికరంగా ఉండాల్సిందిగా ఆదేశించారు.

పైన పటారం లోన లొటారం

- ప్రజల ప్రాణాలతో చెలగాటమా...?
- ఆ రోడ్డులో ప్రయాణం అంటే నరకం ఆ బస్సులో ప్రయాణం అంటే భయం
- సమయపాలన పాటించని ఆర్టీసీ
- ఆర్టీసి, ఆర్అండ్బి అధికారుల నిలువెత్తు నిర్లక్ష్యం

విశాలాంధ్ర-సుండుపల్లె: పైన పటారంలోన లొటారం అన్న చందనంగా రాయచోటి ఆర్టీసీ డిపో బస్సులు ఉండటం ఈ బస్సులలొ ప్రయాణం చేయాలంటే ప్రజలు భయభ్రాంతులకు గురవుతుండడం గమనార్హం. గత కొన్ని దశాబ్దాల కాలం నుండి పాత బస్సులనే నడుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం ఎంతవరకు సమంజసం. కాలం చెల్లిన బస్సులను నడిపే సంస్కృతి రాయచోటి డిపోకు మాత్రమే చెందిందని పలువురు ప్రజలు మాట్లాడుకోవడం విశేషం. దీనికి తోడు రాయచోటి సుండుపల్లె రెండు వరుసల రహదారి గుంతలతో వాహనదారులు నరకం చూస్తుంటే ఈ డొక్కు బస్సులు కండిషన్ లేని బస్సుల్లో ప్రయాణం అంటే ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని భయం భయంగా ప్రయాణించాల్సి వస్తుందని మండల ప్రజలు వాపోతున్నారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి నుండి అత్యంత సమీపంలోని సుండుపల్లె మండల కేంద్రానికి 20 కిలోమీటర్లు ఉన్న రోడ్డును సగభాగం డబల్ రోడ్డు వేసి అప్పటి వైసిపి ప్రభుత్వం చేతులు దులుపుకుంది. అర్ధాంతరంగా ఆగిన డబుల్ రోడ్డు పనులకు మోక్షం రాక కూటమి ప్రభుత్వం పైనే ఎన్నో ఆశలతో మండల ప్రజలు ఎదురుచూశారు.

అయితే గత సంవత్సర కాలం పూర్తయిన ఆ సగభాగం డబల్ రోడ్డు, అటవీ శాఖ అనుమతులు రాక అర్ధాంతరంగా ఆగిందా?, లేక గుత్తేదారులకు ఇవ్వవలసిన బిల్లులు ఇవ్వక ఆగిందా తెలియ రాలేదు, ఈ డబల్ రోడ్డు పనులను ఎన్నటికి పూర్తి చేస్తారో అన్న సందిగ్ధంలో మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఏది ఏమైనా ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంతో పాటు ఆర్అండ్బి అధికారుల నిలువెత్తు నిర్లక్ష్యం ఎంతోమంది. క్షతగాత్రులు, ఎంతోమంది ప్రాణాలు గాలిలో కలిసిన చరిత్ర కలిగిన రహదారిగా మారింది. ఇంకెంత మంది ప్రాణాలు పోగొట్టుకోవాలో తెలియ రాలేదు. ఇప్పటికైనా ఆ రెండు వరుసలో రహదారిని ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి అర్ధాంతరంగా ఆగిన డబల్ రోడ్డు పనులను పునః ప్రారంభించాలని, అలాగే కాలం చెల్లిన ఆర్టీసీ బస్సులను పక్కనపెట్టి కండిషన్లొ ఉన్న బస్సులను నడిపి ప్రజల ప్రాణాలను కాపాడాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు. ఆర్టీసీ డ్రైవర్లు,కండక్టర్లు, సమయపాలన పాటించి ఆర్టీసీకి లాభదాయకంగా కృషి చేయాలి కానీ సమయపాలన లేకుండా వరుసగా మూడు బస్సులు ఒకేసారి రావడం, పోవడం,ఎవరికి లాభం, యవరికి నష్టమో ఒకసారి ఆలోచించాలి, ప్రయాణికులకు ఏమేరా ఉపయోగం, ఆర్టీసీకి ఎంత లాభదాయకమో అన్న ప్రశ్నగా మిగిలింది. ఇప్పటికైనా ఆర్టీసీ రాయచోటి డిపో మేనేజర్ సుండుపల్లె, రాయవరం, పింఛ, మాచిరెడ్డి గారిపల్లె సర్వీసులను సమయపాలన పాటించి, కండిషన్లో ఉన్న బస్సులను నడపాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

ఎంఈవోగా ఖాదర్బాషా

విశాలాంధ్ర-సింహాద్రిపురం: సింహాద్రిపురం మండల విద్యాశాఖ అధికారి 1గా పూల ఖాదర్బాషా నియమితులయ్యారు. ఆ మేర కు ఆయన గురువారం స్థానిక ఎంఈఓ కా ర్యాలయం నందు బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ పులివెందులలోని అ హెూబిలాపురం ఉన్నత పాఠశాలలో బయో లాజికల్ సైన్స్ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న. నేను పదోన్నతపై వచ్చార న్నారు. నా మీద నమ్మకంతో ఉన్నత బాధ్య తలు అప్పగించినందుకు రీజినల్ జాయింట్ డైరెక్టర్ కడప ఉన్నత అధికారుల దేశాల మేరకు ఎంఈఓ 1 బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఇక్కడ ఇంచార్జ్ ఎంఈఓగా బాధ్యతలు చేపడుతున్న ఓబులేసు కొండాపురం మండలంలో విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వహిస్తారన్నారు. విద్యావ్యవస్థలో మార్పులు కోసం కృషి చేస్తానని అన్నారు. అనంతరం ఆయనను ఎంఈఓ కార్యాలయంలో దృశ్యాలవాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంఈఓ ఓబులేసు, అరవింద్ పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థులకు బస్సు సౌకర్యం

విశాలాంధ్ర-సుండుపల్లె: ఇంజనీరింగ్ విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించడం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి వెంకటేష్ నాయక్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో బిట్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థుల కోసం ఆ కళాశాల చైర్మన్ భాస్కర్ సుండుపల్లె నుండి నూతనంగా బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. మారుమూల సుండుపల్లి మండలం నుండి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం వలన ఇంజనీరింగ్ వైపు ఎక్కువమంది విద్యార్థిని విద్యార్థులు ముగ్గు చూపే అవకాశం ఉందన్నారు. చాలామంది సుదూర ప్రాంతాల్లో ప్రవేట్ హాస్టల్లో ఉంచి చదివించేందుకు ముగ్గు చూపకపోవడం వలన విద్యకు దూరమవుతున్నారని అన్నారు. తక్కువ ఖర్చుతో రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రిబ్బన్ కటింగ్ చేసి బస్సు సౌకర్యాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిట్స్ కళాశాల చైర్మన్ భాస్కర్, ఉపాధ్యాయులు ఆంజనేయులు, వెంకటరమణ నాయక్, లిటిల్ స్కూల్ కరస్పాండెంట్ నాగేశ్వరరావు, బిసి నాయకులు మునిస్వామి, సీఆర్పీలు పాల్గొన్నారు.

చిన్నారులను జాగ్రత్తగా చూసుకోవాలి

విశాలాంధ్ర-గాలివీడు: అంగన్వాడి పాఠశాలలకు వచ్చే చిన్నారులను చాలా జాగ్రత్తగా చూసుకోవాలని ఎంపీడీవో చంద్రమౌళి పేర్కొన్నారు. గురువారం మండలంలోని నూలివీడు పంచాయతీలోని ఇందిరమ్మ కాలనీలో ఉన్న అంగన్వాడీ సెంటర్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే వివిధ రకాల పౌష్టిక ఆహారాన్ని చిన్నారులకు క్రమం తప్పకుండా అందజేయాలని తెలిపారు. రోజూ ప్రతి ఒక్క పిల్లవాడు పాఠశాలకు వచ్చే విధంగా వారి తల్లిదండ్రులతో మాట్లాడి రప్పించేందుకు కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన పాఠశాల సమయాన్ని తూచా తప్పకుండా పాటించాలన్నారు. అనంతరం విద్యార్థుల నమోదు హాజరు పట్టికను పరిశీలించారు.

మైనారిటీ విద్యార్థులకు అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం

- ఎమ్మెల్యే షాజహాన్ భాషా వెల్లడి

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి నియోజకవర్గ పరిధిలో 7వేల మంది ముస్లిం మైనారిటీ విద్యార్థులకు తల్లికి వందనం పథకం ద్వారా కూటమి ప్రభుత్వం 13వేల రూపాయల తల్లుల అకౌంట్ లో జమ చేసి మైనార్టీల సంక్షేమ కోసం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే షాజహాన్ భాష స్పష్టం చేశారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నేడు 33 వార్డులో కమలామరి కృష్ణ, కమలా మరి కేశవ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్యఅ

తిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే ప్రజల కష్టాలను అడిగి తెలుసుకుంటూ, సమస్యల పరిష్కారానికి అధికారులతో మాట్లాడి, తక్షణ ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతూ ముందుకు కదిలారు.. నీరు గుట్టు వారిపల్లి మాయాబజార్ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్య నేతలు మోడెం సిద్ధప్ప, నీలకంట, కమలామరి కృష్ణ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల, సానిటరీ సూపర్వైజర్ వెంకటసుబ్బయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాల సుబ్రమణ్యం, తెలుగుదేశం నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం, కెవి నాగరాజు, ఉప్పు రామచంద్ర, రామిశెట్టి వెంకటరత్నం, పవన్ కుమార్, వేణు, కమలా మరి కేశవ్, జయచంద్ర, కోళ్ల బైలు ఇన్చార్జి శ్రీనివాస్ నాయుడు, రెడ్డి రాయల్, చల్లా, ఎర్ర పల్లి వెంకటరమణారెడ్డి, చౌడప్ప, జెసిబి వేణు, గణేష్, పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మెప్మా అధికారి మధుసూదన్ రెడ్డి, సిఓ భాను ప్రకాష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కళాశాల ఆడిటోరియం నిర్మాణంపై గ్రీన్ సిగ్నల్

- దాత దశరథ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: చంద్రగిరి బాలికల జూనియర్ కళాశాల అభివృద్ధి కొరకు ఈ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న 900మంది విద్యార్థుల, కళాశాల అధ్యాపకుల కోరిక మేరకు ఆడిటోరియం నిర్మాణంపై తాము నిర్మాణాలు చేపట్టుటకు సిద్ధంగా ఉన్నామని అందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని దాత ప్రదాత దశరథ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థుల హర్షద్వానాల మధ్య ఆయన దాత దీంతో కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్‌రెడ్డితో పాటు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రమణ సీనియర్ అధ్యాపకులు బీసీ ప్రసాద్ రెడ్డి రాణి అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

ఎగ్జిబిషన్ ప్రారంభించిన వైయస్ మధు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందులలో కడప రోడ్డు వైయస్ భాస్కర్ రెడ్డి పెట్రోల్ బంక్ సమీపాన వసుంధర ట్రేడ్ ఫేర్ ఎగ్జిబిషన్ గురువారం వైసిపి తొండూరు మండల ఇంచార్జి వైయస్ మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా ఎగ్జిబిషన్ యజమాని మల్లికార్జున ఎగ్జిబిషన్ సిబ్బందితో కలిసి వైయస్ మధుసూదన్ రెడ్డికి ఘన స్వాగతం పలికి దుశాల్వాతో సత్కరించి బాణా సంచాలతో స్వాగతం పలికారు. వాటిలో భాగంగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ చేతుల మీదుగా పెద్ద జాయింట్ వీలు ఉయ్యాల ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్ర నూర్ భాషా సంఘం అధ్యక్షులు ఓ.రసూల్ చేతుల మీదుగా డ్రాగన్ ట్రైన్ ప్రారంభోత్సవం జరిగింది. పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర చేతుల మీదుగా బ్రేక్ డాన్స్ ఉయ్యాల ప్రారంభోత్సవం జరిగింది మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్ చేతుల మీదుగా టైటానిక్ కొలంబస్ ప్రారంభోత్సవం జరిగినది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎగ్జిబిషన్ వచ్చు ప్రజలకు పిల్లలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు పాటించి, ఎగ్జిబిషన్ జరిపినన్ని రోజులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎగ్జిబిషన్ సిబ్బంది ప్రత్యేక తర్వాత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లాహ్, వైసిపి పట్టణ మైనార్టీ అధ్యక్షులు షబ్బీర్, కౌన్సిలర్లు పురుషోత్తం ఖాదర్ కో ఆప్షన్ నెంబర్ చంద్రమౌళి ఎగ్జిబిషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణకు చలో ఢిల్లీ

విశాలాంధ్ర-మదనపల్లె: వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ నెల నాలుగో తేదీ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పొదల నరసింహులు తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో చలో ఢిల్లీ కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరించారు. నరసింహులు మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా వాల్మీకులను ఎస్టీ లో చేరుస్తామంటూ రాజకీయ నాయకులు మోసం చేస్తున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సుబ్రమణ్య కమిటీ వేసి వాల్మీకులను తప్పక ఎస్టిలో చేరుస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. అదేవిధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వాల్మీకులను ఎస్టిలో చేరుస్తామని మోసం చేశారని, అనంతరం తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లు తాము అధికారంలోకి

రాగానే వాల్మీకులను ఎస్టీల్లో చేరుస్తామని హామీ ఇచ్చి ఇప్పటికి ఏడాది గడుస్తున్నా ఆ ఊసే ఎత్తలేదన్నారు. అయితే తాము అసెంబ్లీలో ఎస్టీ బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపామని, అక్కడ బిల్లు పాస్ కావాల్సిందని టిడిపి పెద్దలు చెబుతున్నారన్నారు. ఈనెల 4వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ నందు అన్ని రాష్ట్రాల వాల్మీకి బిడ్డల తో కలిసి మహా ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కోశాధికారి విజయ మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు తరకొండ రఘు, నియోజకవర్గ గౌరవాధ్యక్షులు దేగల రామకృష్ణ, కట్టుబావి మధు, ప్రొద్దుటూరు కమలాకర్, పసుపులేటి సూరి, మేకల భరత్, మేకల గుర్రప్ప, టి. శంకర తదితరులు పాల్గొన్నారు.

వైవియు ఔట్సోర్సింగ్ సిబ్బందిపై వివక్ష తగదు

- వెంటనే జీతాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐలు చెల్లించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్: యోగివేమన విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందిపై వివక్ష చూపుతో నెల రోజులు అయినా జీతాలు చెల్లించకపోవడం తగదని వెంటనే వారికి చెల్లించాలని జీతాలు ఈపీఎఫ్ ఈఎస్ఐఎల్‌తో సహా చెల్లించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ జిల్లా కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఇచ్చేదే చాలు చాలని జీతాలని అది కూడా సక్రమంగా చెల్లించకపోతే వారు ఏ విధంగా బతుకు ఈడుస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. రెగ్యులర్ టీచింగ్ టైం స్కేల్ డైలీ వేస్ ఇతర ఉద్యోగులకు సమయానికి చెల్లించి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు చెల్లించకపోవడంపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. జీతాలు చెల్లించకపోవడంతో ఆర్థిక పరిస్థితులు తీవ్రంగా వేధిస్తున్నాయని, ఈఎంఐలో చెల్లించలేక, రోజువారి కార్యకలాపాలు కొనసాగలేక తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యొక్క ఆర్థిక శాఖ ఏర్పరిచిన నిబంధనల ప్రకారం ప్రతి నెల 16వ తేదీ నుండి 25వ తేదీ వరకు జీతాలు బిల్లులు సిఎఫ్ఎంఎస్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది దాని ద్వారా ప్రతి నెల ఒకటవ తేదీ జీతాలు చెల్లిస్తున్నది అయితే యోగి వేమన విశ్వవిద్యాలయం వారు మాత్రం ఒకటవ తేదీ దాటి 30 రోజులు అవుతున్న నేటికీ జీతాలు చెల్లించకపోవడం అంతే కాకుండా మార్చి నుండి ఈపీఎఫ్, జనవరి నుండి ఈఎస్ఐలు చెల్లించకపోవడంతో ఉద్యోగులు మరిన్ని సాంకేతిక సమస్యలతో పాటు వైద్య సేవలు చేయించుకునే అవకాశం కూడా కోల్పోతుందన్నారు. తక్షణమే యోగి ఉన్న విశ్వవిద్యాలయం అధికారులు స్పందించి వెంటనే జీతాలు, ఈపీఎఫ్ ఈఎస్ఐలు చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

టిబి వ్యాధి సోకే విధానంపై అవగాహన

విశాలాంధ్ర-యర్రగుంట్ల: జువారి సిమెంట్ పరిశ్రమ ఆరోగ్య విభాగం, యాజమాన్యం సహకారంతో గురువారం టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జువారి కర్మగారంలో కార్మికులకు స్థానిక పీహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ జోత్స్న టీబీ వ్యాధి సోకే విధానంపై అవగాహన కల్పించారు. వ్యాధి లక్షణాలు, నిర్ధారణ పరీక్షలపై ఆమె వివరించారు. వ్యాధి ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భుజించాల్సిన పౌష్టికాహారంపై ఆమె విశదీకరించారు. టీబీ

సోకితే ప్రభుత్వ ఆసుపత్రిలో పొందాల్సిన వైద్యంపై క్లస్టర్ అధికారి సునీల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ డాక్టర్ నరసింహారెడ్డి, వైద్య సిబ్బంది, పిహెచ్‌సి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఐఈఈఈ అంతర్జాతీయ కాన్ఫరెన్స్ ప్రతిభ కనపరిచిన మిట్స్ విద్యార్థులు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీ విద్యార్థులు 3వ ఐఈఈఈ అంతర్జాతీయ కాన్ఫరెన్స్ కల్పతరూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, టిప్టూర్ లో జరిగిన కార్యక్రమంలో తమ విద్యార్థులు ప్రతిభ కనపరిచినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ పవన్‌కుమార్, శ్రీనివాస్ సహాయ సహకారంతో విద్యార్థులు చేసిన ప్రాజెక్టు పరిశోధనకు ప్రశంసలు అందుకున్నట్లు ఆయన అన్నారు. బి.టెక్ ఈఈఈ చివరి సంవత్సరం చదవుతున్న లోకేష్, లోకేష్‌కుమార్ రెడ్డి, షేక్ మొహమ్మద్ బాషా, పుణ్యవతి ఇంటిగ్రేటెడ్ స్టేట్ అఫ్ ఛార్జ్ ఎస్టిమేషన్ ఫర్ ఇంటరాక్టివ్, బ్యాటరీస్ యూసింగ్ టెంపరేచర్ డిపెండెంట్ కాల్మన్ ఫిల్టరింగ్ అనే అంశం పై పేపర్ పరిశోధనకు ప్రశంసా పత్రాలను అందజేసినట్లు ఆయన అన్నారు. ప్రస్తుత కాలంలో ఎలక్ట్రిక్ వెహికల్స్ వినియోగం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, వాటి బ్యాటరీల సమర్థవంతమైన నిర్వహణ అత్యంత కీలకమైంది. ముఖ్యంగా, బ్యాటరీల State of Chargeను ఖచ్చితంగా అంచనా వేయడం వాటి పనితీరు, భద్రత, దీర్ఘాయుష్షును నిర్ధారించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఈ దిశగా, విద్యార్థుల బృందం ఉష్ణోగ్రత ఆధారిత కల్మాన్ ఫిల్టరింగ్ విధానాన్ని ఉపయోగించి, గ్రిడ్ ఇంటరాక్టివ్

ఎలక్ట్రిక్ వెహికల్ బ్యాటరీల కోసం సమగ్ర %ూాజ% అంచనా విధానాన్ని అభివృద్ధి చేసింది. ఈ కొత్త పద్ధతి ద్వారా ఉష్ణోగ్రత మార్పులు బ్యాటరీ ప్రవర్తనపై చూపే ప్రభావాన్ని ఖచ్చితంగా విశ్లేషించవచ్చు, అంచనాలో అధిక నిశ్చితార్థం సాధ్యమవుతుంది, గ్రిడ్‌తో అనుసంధానం చేసుకునేలు మరింత సమర్థవంతంగా విద్యుత్ వినియోగం చేయగ లవు, అలాగే బ్యాటరీ జీవనకాలం పెరిగి వినియోగదారులకు అదనపు ప్రయోజనాలు అందుతాయి. విభాగాధిపతి డాక్టర్‌ఈ పవన్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి సాంకేతికతను వాడకం ద్వారా భవిష్యత్తులో స్మార్ట్ ఎనర్జీ మేనేజ్‌మెంట్, కార్బన్ ఉద్గారాల తగ్గింపు, సుస్థిరమైన రవాణా విధానాల కోసం బలమైన పునాది వేయవచ్చని పేర్కొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కరెస్పాండంట్ డాక్టర్ యెన్ విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు

అక్రమ కేసుల నుండి ఎంపి మిథున్ రెడ్డి బయటకు రావాలి

విశాలాంధ్ర-మదనపల్లె: కూటమి ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసుల నుండి ఎంపీ మిథున్ రెడ్డికి త్వరగా బయటకు రావాలని, రాష్ట్ర ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని గురువారం మదనపల్లె ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్, నాయకులు 101 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలు తారాస్థాయికి చేరాయనడానికి మిథున్ రెడ్డి అరెస్టే ఉదాహరణ అన్నారు. లేని లిక్కర్ స్కాం సృష్టించి, అక్రమ కేసులో అరెస్టు చేసి జైలుకు పంపారని, ఎంపీ మిథున్ రెడ్డి కడిగిన ఆణి ముత్యంలా బయటకు వస్తాడని స్పష్టం చేశారు. అదేవిధంగా ఎంపి మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు కావాలని, అక్రమ కేసులు పెట్టిన కూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం, బైపాస్ రోడ్డులోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి పెద్దిరెడ్డి కుటుంబంపైన అక్రమంగా కేసులు పెట్టడం, వేధించడం జరుగుతోందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేక చేతులెత్తేసిన ప్రభుత్వం ప్రజల దృష్టి మరల్చడానికి లేని మద్యం స్కామ్ ను సృష్టించిందన్నారు. ప్రజలలో జగన్మోహన్ రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఇలా రోజుకు ఓ కథ అల్లుతూ ప్రజల దృష్టి మరల్చేందుకు అడ్డదారులు తొక్కుతున్నారని ఆరోపించారు. శారదా రెడ్డి, అనుపమ, ఈశ్వర్ నాయక్, ఆవుల మల్లికార్జున, నరసింహులు, కొత్తపల్లి మహేష్ బాబు, శంకర్ నాయక్, జహీర్, చిప్పిలి మల్లికార్జున రెడ్డి, చరణ్, శ్రీకాంత్, చెన్నా, సాదిక్, మధు, యూనస్, ఖిజార్ ఖాన్, జబివుల్లా, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్చార్జి మినిస్టర్ సంతకం కోసం కేజీబీవీ సమగ్ర శిక్ష కాంట్రాక్టు

- సిబ్బంది తొమ్మిది నెలలుగా వేతనాలు పెండింగ్
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగసుబ్బారెడ్డి

విశాలాంధ్ర-కడప రూరల్: జిల్లాలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలలో (కేజీబీవీ) సమగ్ర శిక్ష కాంట్రాక్టు పద్ధతిలో నూతన కూటమి ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా కలెక్టర్ అపాయింట్మెంట్ తో భర్తీ చేసుకొని విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఎస్ఎస్ఎలో ఓ పక్క నిధులు ఉన్న తొమ్మిది నెలలుగా ఇంచార్జి మినిస్టర్ సంతకాలు చేయలేదని నెపంతో షాకుతో వేతనాలు ఇవ్వకపోవడంతో కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి ప్రశ్నించారు. గురువారం స్థానిక హెూచిమిన్ భవన్ యందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గారిని ఇన్చార్జి మినిస్టర్ సబితా గారిని గత కొన్ని నెలలుగా అనేకమార్లు సిబ్బంది విన్నవించిన ఫలితం లేదని స్థానిక ప్రజాప్రతినిధులచే రెఫరెన్స్ లెటర్లు తీసుకురావాలని ఇన్చార్జి మినిస్టర్ ఫైల్‌పై సంతకాలు చేయకపోవడం ఆంతర్యం మేమిటో అర్థం కావడం లేదన్నారు. జిల్లా పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జిల్లా ఇన్చార్జి మినిస్టర్ సబిత వ్యవహరిస్తున్న తీరుపై విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. 9 నెలలుగా అప్పులు తెచ్చి కుటుంబ పోషణ చూసుకుంటూ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఇన్చార్జి మినిస్టర్ ఆదేశాలు మింగుడు పడడం లేదని ఒకపక్క కలెక్టర్ గారి అపాయింట్మెంట్స్ ఉన్నప్పటికీ ఇన్చార్జి మినిస్టర్ తీరు అర్థం కావడం లేదన్నారు. విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి.బాదుల్లా నగర సెక్రటరీ ఉద్దె మదిలేటి అధ్యక్షులు సుబ్బరాయుడు పాల్గొన్నారు.

ఆగమోక్తంగా గురుదక్షిణామూర్తికి ప్రత్యేకపూజలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురుదక్షిణామూర్తికి గురువారం ఆగమోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గురుదక్షిణామూర్తికి పలు రకాల అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విజయగణపతి కుంభాభిషేకంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ తలపా దామోదర్ రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: మండలంలోని విశాలాక్షి నగర్‌లో నూతనంగా నిర్మించిన విజయగణపతి ఆలయంలో గురువారం ఆగమోక్తంగా మహాకుంభాభిషేకం నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, హోమాలు నిర్వహించారు. స్వామివారిని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదర్‌రెడ్డి దర్శించుకుని మొక్కులుచెల్లిం చుకున్నారు. వేదపండితులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సురేంద్రరెడ్డి, నవీన్, ఆంటోని, పురుషోత్తం, మౌలా, పుట్టారెడ్డి, విజయ్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

కమిషనరు గారూ..! కరుణించండి

'చెత్త' సమస్యతో చాలా ఇబ్బంది పడుతున్నాం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కమిషనరు గారూ..! కరుణించండి. 'చెత్త' సమస్యతో చాలా ఇబ్బంది పడుతున్నామంటూ శ్రీరామనగర్ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్రీకాళహస్తి పట్టణం శ్రీరామనగర్ కాలనీలోని వినాయకవీధిలో చెత్త సమస్య చాలా అధికంగా ఉంది. ఇక్కడ మున్సిపల్ పార్కు సమీపంలో ఓ ఖాళీ ప్లాటు ఉంది. ఇక్కడ ముళ్ల చెట్లు ఎక్కువగా పెరిగి పోయాయి. ఇక్కడ నుంచి పాములు తరమూ జనావాసాల్లోకి వస్తున్నాయి. పాముల భయంతో ఇళ్ల తలుపులు, కిటికీలు తెరవడానికి కూడా ఈ వీధిలో నివాసం ఉండే జనం భయపడుతున్నారు. వినాయకవీధిలోనే మురుగు కాలువ పొడిగింపు పేరుతో సుమారు ఎనిమిది నెలల కిందట తవ్వేశారు. అయితే అప్పటి నుంచి ఈ కాలువకు మరమ్మతులు చేయలేదు. ఫలితంగా ఈ కాలువ దాటి ఇళ్లలోకి వెళ్లడానికి జనం ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై పురపాలక కమిషనరుకు పలు పర్యాయాలు వినాయకవీధి నివాసులు ఫిర్యాదు చేశారు. అయినా ఈ సమస్య ఇంతవరకు పరిష్కారం కాలేదు. మురుగు కాలువ తవ్వేయడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ కాలువ ద్వారా కూడా పాములు ఇళ్లలోకి వస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో చెత్త కూడా సక్రమంగా తీయడం లేదని వారు ఆరోపిస్తున్నారు. పురపాలక అధికారులు ఇకనైనా స్పందించి ఈ సమస్యలు పరిష్కరించ వలసి ఉంది.

8న సామూహిక వరలక్ష్మీ వ్రతం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా ఉన్న బ్రహ్మగుడి ఆవరణలో ఈ నెల 8వ తేదీన ఉదయం 7గంటల నుంచి సామూహిక వరలక్ష్మీవ్రతం నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముత్తైదువులు, భక్తులు ఈ వ్రతంలో పాల్గొని మొక్కులు తీర్చుకోవాలని ఆయన కోరుకున్నారు.

ప్రతి బ్యాంకులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి : సిఐ

విశాలాంధ్ర - తడ : తడ మండలంలోని ప్రతి బ్యాంక్ లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సిఐ మురళీకృష్ణ ,ఎస్ఐ కొండప్ప నాయుడు బ్యాంకు అధికారులకు సూచించారు. గురువారం తడ పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిగిన బ్యాంక్ మేనేజర్ల సమావేశంలో సీఐ మురళీకృష్ణ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తడ సూళ్లూరుపేట మండలాలలోని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న బ్యాంక్ మేనేజర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి బ్యాంక్ లో దొంగతనాలు, దోపిడీలు జరుగకుండా ఉండేందుకు పోలీసులు ప్రత్యేక సూచనలు చేశారు. అందులో భాగంగానే తడ మండల పోలీస్ స్టేషన్ లో సీఐ మురళీకృష్ణ ఆధ్వర్యంలో తడలో ఉన్న బ్యాంక్ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన బ్యాంక్ అధికారులతో మాట్లాడుతూ ప్రతి బ్యాంకు దగ్గర ప్రైవేట్ సెక్యూరిటీ గార్డును ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆయా బ్యాంకుల దగ్గర రాత్రి సమయంలో తాళం వేసిన తర్వాత అలారం సెట్ చేసుకోవాలని ఎవరైనా బ్యాంకు ఓపెన్ చేస్తే అలారం మోగేటట్లు చూసుకోవాలని వివరించారు. అదేవిధంగా ప్రతి బ్యాంక్ లో సీసీ కెమెరాలు ఖచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని, రాత్రి సమయంలో అప్పుడప్పుడు బ్యాంకు అధికారులు సెక్యూరిటీ గార్డును తనిఖీలు చేస్తూ ఉండాలని సూచించారు. ప్రతిరోజు పోలీసులు సెక్యూరిటీ గార్డ్ ను తనిఖీలు చేసేటట్లు ప్రత్యేక పాయింట్ బుక్కు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం తడ పరిసర ప్రాంతాల్లోని బ్యాంకులను పరిశీలించి బ్యాంకుల వద్ద సీసీ కెమెరాల పనితీరుపై బ్యాంకు అధికారులను అడిగి తెలుసుకున్నారు.

అడవిలోకి దారి సౌకర్యం లేకుండా కంకర తవ్వకాలు

గిరిజనుల ఆందోళన కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్నిరాజ్

విశాలాంధ్ర-సత్యవేడు: పివిపురం పంచాయతీ చమర్తకండ్రిగ గిరిజనులకు అడవిలోకి దారి సౌకర్యం లేకుండా కంకర తవ్వకాలు జరుపు తున్నట్టు తిరుపతి జిల్లా సత్యవేడు నియోజవర్గ సిపిఐ కార్య దర్శి చిన్ని రాజ్ ఆరోపించారు.కంకర తవ్వకాలు వల్ల తలెత్తుతున్న ఇబ్బందులను తొలగించాలంటూ సిపిఐ ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద చమర్తకండ్రిగ గిరిజనులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని రాజ్ మాట్లాడుతూ చమర్తకండ్రిగ గిరిజన కాలనీ చుట్టూ సెవెన్ హిల్స్,లక్ష్మీనరసింహ,లక్ష్మీబాలాజీ కంకర క్వారీలు నడుస్తు న్నట్టు పేర్కొన్నారు.అయితే ఈ క్వారీ తవ్వకాల వల్ల గిరిజనులు అడవిలోకి వెళ్లడానికి దారి లేకుండా పోయిందన్నారు .గిరిజనులు అడవిలోకి వెళ్లి బూరగబంక,తేనె,నెల్లికాయి ఫలాలను తీసుకొచ్చి వాటి విక్రయం ద్వారా బతుకు జీవనం కొనసాగిస్తున్నట్టు చెప్పారు. అడవి తల్లిపై ఆధారపడ్డ గిరిజనులకు దారి సౌకర్యం లేకుండా కంకర వారి యాజమాన్యాలు పూనుకోవడం దుర్మార్గ మన్నారు. పైగా ఇక్కడ నడుస్తున్న కంకర క్వారీలు సామర్థ్యానికి మించి పేలుళ్లు జరపడం వల్ల గిరిజనులు నివసిస్తున్న ఇంటి గోడలు పగుళ్లు బారిందన్నారు.దీంతోపాటు గిరిజనులకు ఇచ్చిన ఇంటి స్థలాలను కూడా జెకె కంకర క్వారీ కబ్జా చేసినట్టు ఆయన ఆరోపించారు. సర్వే నెంబరు 10,23,27 లోని కాలువలు,చెక్ డ్యాము సైతం ఆక్రమిం చుకొని క్వారీ త్రవ్వకాలు నిబంధనలకు విరుద్ధంగా కొనసాగి స్తున్నట్టు ఆరోపించారు.పైగా సర్వేనంబర్ 11లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం పేరుతో ఉన్న నాలుగు ఎకరాల భూమి కూడా క్వారీపరమైౖ,రెండు మూడు చేతులు కూడా మారిందన్నారు.క్వారీ తవ్వకాలు వల్ల గిరిజనులకు తాగునీరు అందిస్తున్న చేత బావి ఎండిపోయింది అన్నారు.పైగా పంచాయతీ కుళాయిల ప్రధాన పైపు లైను దెబ్బతినడంతో తాగునీటి సరఫరా కావడం లేదు అన్నారు. అలాగే ఓబుల్ రాజ్ కండ్రిగలో అక్కడ దళితులకు గిరిజనులకు ఇచ్చిన భూములు సైతం పెత్తందారుల గుప్పెట్లో ఉన్నట్టు ఆరోపిం చారు. అందువల్ల చమర్తి కండిగలో అన్యాక్రాంతమైన భూములపై సమగ్ర సర్వే చేసి గిరిజనులకు న్యాయం చేయాలని అధికారులు కోరారు.దాదాపు గంటపాటు ఆందోళన నిర్వహించిన అనంతరం స్థానిక తహసిల్దారు రాజశేఖర్కు గిరిజ నులు వినతి పత్రం సమర్పిం చారు. దీనిపై తహసిల్దార్ రాజశేఖర్ స్పందిస్తూ క్షేత్రస్థాయిలో స్థాయిలో పరిశీలించి గిరిజనులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాను అని హామీ ఇచ్చారు.ఈ ఆందోళన కార్యక్రమంలో సిపిఐ నాయకులు చంద్ర, మురళి రైతు సంఘం నాయకులు ధనుంజయులు స్థానిక గిరిజన సంఘం నాయకులు శ్రీను,సుధాకర్ ఓబుల రాజు కండ్రిగ దళిత సంఘంనాయకులుచిరంజీవి రవి పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా రాజగోపుర కుంభాభిషేక వేడుకలు

విశాలాంధ్ర-సత్యవేడు:సత్యవేడు పట్టణంలోని శ్రీకళ్యాణ వీరభద్ర స్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన రాజగోపురానికి మహ కుంభాభిషేక వేడుకలు కన్నుల పండుగగా కొనసాగుతోంది.ఇందులో భాగంగా రెండో రోజు గురువారం ఆలయంలో ప్రధాన అర్చకులు, ఆలయ ధర్మకర్త ఇందూరు రవికుమార్ ఆధ్వర్యంలో అర్చకులు మల్లికార్జున,సుబ్రమ్మణ్యం,యోగేశ్వరయ్య, బాలాజీ,చంద్రశేఖర్, రాంప్రసాద్, శ్రీనివాసులు,షణ్ముగం, రాజా,గుణశేఖర్, మునిరా మయ్య,అయ్యప్ప, ఈశ్వరయ్య,వెంకటేశులు తదితరుల బృందం శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ నేపథ్యంలో ఉదయం 6 గంటలకు గణపతి,గురు, సూర్య పూజ,సుమంగళి పూజ,అష్టదిక్పాలక పూజ, విగ్రహాల అష్ట బంధనం,గోపుర కలసాల ప్రతిష్ట, రెండవ కాలయాగశాల పూజ,హోమం తదితర పూజ క్రతు వులను నిర్వహించిన తర్వాత మహద్వీపారాధన చేశారు. సాయంత్రం నాలుగు గంటలకు సుహాసిని పూజ,కన్యపూజ,మూడవ కాలయాగశాల పూజ, హోమం వంటి పూజ జరిపించారు.ఈ క్రమంలో గోపుర కలస ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిగింది. యధావిధిగా అర్చకులు కలశాలతో ఆలయ ప్రదక్షణ పూర్తయిన తర్వాత స్వామివారి మూలమండవ గోపర శిఖలో కలస ప్రతిష్ఠ నిర్వహించారు.కాగా రాజగోపుర మహా కుంభాభిషేక వేడుకలను పురస్కరించుకొని సత్యవేడు పట్టణానికి చెందిన గ్రామ పెద్ద జక్కల సోమసుందరం శెట్టి అర్చకుల బృందానికి వస్త్ర దానం చేశారు.మహా కుంభాభిషేక వేడుకల్లో పాల్గొన్న భక్తులందరికీ ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదలను పంపిణీ చేశారు.

వయోజనులందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో "ఉల్లాస్ అక్షరాంధ్ర"

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : రాష్ట్రవ్యాప్తంగా ప్రతి వయోజన నిరక్షరాస్యుడిని అక్షరాస్యుడిగా మార్చే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "ఉల్లాస్ అక్షరాంధ్ర" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శోభన్ బాబు పిలుపునిచ్చారు. తిరుపతి రూరల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023లో గ్రామ, వార్డు సచివాలయాల శాఖ ద్వారా చేపట్టిన సర్వేలో జిల్లాలో వయోజన నిరక్షరాస్యులను గుర్తించారని తెలిపారు. ఇందులో భాగంగా,మొదటి విడతగా జిల్లాలో 88,687 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు డిఆర్‌డిఏ, డ్వామా, మెప్మా సంస్థల సహకారంతో కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని వివరించారు.వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎస్. మహమ్మద్ ఆజాద్ మాట్లాడుతూ డిఆర్‌డిఏకి 67,170 మంది, డ్వామాకు 7,280 మంది, మెప్మాకు 14,237 మంది టార్గెట్?గా కేటాయించబడినట్లు చెప్పారు. పదిమంది అభ్యాసకులకు ఒక వాలంటీర్‌ను కేటాయించి, వారిని సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రాలు లేదా పాఠశాలల్లో అక్షరాస్యత తరగతులు నిర్వహిస్తారని తెలిపారు.మొత్తం 100 గంటల బోధనలో 15 గంటలు ఆడియో పాఠాలు, 40 గంటలు ప్రత్యక్ష పాఠాలు, 45గంటలు ప్రాక్టీస్ సెషన్లు నిర్వహిస్తారని పేర్కొన్నారు. అభ్యాసకులకు 2026 మార్చిలో తుది పరీక్ష నిర్వహిస్తారు.నోడల్ అధికారి ప్రసాద్ మాట్లాడుతూ అక్షరాంధ్ర విజయవంతం కావాలంటే అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఫంక్షనల్, డిజిటల్ మరియు ఫైనాన్షియల్ లిటరసీపై ప్రత్యేక శిక్షణ ఇచ్చే విధంగా ఈ కార్యక్రమం రూపొదిదు కున్నదన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు.మండల అభివృద్ధి అధికారి రామచంద్ర మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఏపీఎంలు, ఏపీవోలు, సీఎంఎలు కీలక పాత్ర పోషించాలని కోరారు. స్వయం సహాయక బృందాలు మరియు పనికి ఆహార పథకం లబ్ధిదారులు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందాల్సిన అవసరం ఉందని తెలిపారు.కార్యక్రమంలో వయోజన విద్యాశాఖ సిబ్బంది, అధికారులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

బేపారి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

విశాలాంధ్ర–రాయచోటి: పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ మైనారిటీ నేత బేపారి బషీర్ ఖాన్ కుటుం బాన్ని గురువారం మాజీ మంత్రి పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీ రామచంద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్ పరామర్శించి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. బషీర్ ఖాన్ కుమారుడు మహమ్మద్ ఖాన్ను, కు టుంబ సభ్యులను కలిసి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బషీర్ ఖాన్ తో తనకు ఉన్న సుదీర్ఘ సంబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పార్టీ, ప్రజల కోసం ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్ర మంలో హరిప్రసాద్, రసూల్ ఖాన్, గౌస్ పీర్, జబిఉల్లా తదితరులు పాల్గొన్నారు.

హజ్ యాత్రకు ఆగస్టు7 వరకు గడువు పెంపు

విశాలాంధ్ర–పులివెందుల: ఆగస్టు 7వ తేదీ వరకు హజ్ యాత్రకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు పొడిగించినట్లు రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా తెలిపారు. హజ్ యాత్రకు వెళ్లాలను కునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇక హజ్ యాత్రకు వెళ్లాలనుకునేవారు విజయవాడ ఎంబార్కేషన్ సెంటర్ను మొదటి ప్రాధాన్య తగా ఎంచుకొని దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి హజ్కు వెళ్లే యాత్రికులకు కూటమి ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సాయాన్ని అందజేస్తుందని గుర్తు చేశారు. ముస్లిం, మైనారిటీల సంక్షేమం, అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు.

అత్యాధునిక పద్ధతిలో వర్ష హాస్పిటల్

- డాక్టర్ శ్రీనివాసులు

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్: నగరం నాగరాజ్ పేట శ్రీదేవి స్పిన్నింగ్ సెంటర్లో అత్యాధునిక అధునాతన పద్ధతిలో నూతనంగా నిర్మించిన వర్ష హాస్పిటల్ గురువారం డాక్టర్ శ్రీనివాసులు సతీ సమేతంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ చిన్నపిల్లలకు సంబంధించిన అన్ని రకముల వ్యాధులు చికిత్స చేస్తామని తెలిపారు. పురిటి బిడ్డలు నుంచి 12 సంవత్సరం లోపల పిల్లలకు అన్ని రకముల వ్యాధులకు చికిత్స చేయబడునని పేర్కొన్నారు. అత్యాధునిక పరికరాలతో ఆపరేషన్ థియేటర్ అందుబాటులో ఉందని చెప్పారు. అత్యవసర కేసులకు 24 గంటలు చికిత్స అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

చెత్త పన్ను అవినీతిపై విచారణ జరిపించాలి

- టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్: కడప కార్పొరేషన్లో చెత్త పన్ను వసూళ్లపై జరిగిన అవినీతిపై జెసి ఆధ్వర్యంలో విచారణ కమిటీ వేసి, అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. ద్వారకా నగర్లోని ఆయన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదేళ్ళు ఇంటింటి చెత్త సేకరణ పేరుతో ప్రజల నుండి చెత్త పన్ను వసూలు చేసిందన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు రద్దు చేస్తామని చెప్పి, అధికారంలోకి రాగానే చెత్త పనులు రద్దు చేశారని చెప్పారు. గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన అధికారుల ప్రోద్భలంతో పెద్దలు చెత్త పన్ను డబ్బులు భోంచేసి, అధికారులను బలి చేశారన్నారు. 2022 చెత్త పన్ను ద్వారా రాబడి 70%, ఆగస్టు కల్లా 45 శాతం, 20, 23, 30 శాతానికి పడిపోయిందని, చెత్త పన్నుపై అవినీతిని ఆయన లెక్కలేసి, ఎవరు ఎంత తిన్నారన్నది బహిర్గతం కావాల్సి ఉందన్నారు. జరిగిన అవినీతిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి వినతి ద్వారా కలెక్టర్ను కోరారని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో నాయకులు సూర్యనారాయణ రావు, బాల కృష్ణారెడ్డి, మన్సూర్ అహ్మద్, శివారెడ్డి, సుబ్బారెడ్డి, రామ, రెడ్డయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలి

విశాలాంధ్ర–రైల్వేకోడూరు: నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలని మంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రి బిసి జనార్దన్ రెడ్డిని గురువారం ఒంటిమిట్ట అతిథి గృహంలో తెలుగుదేశంపార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, సిద్దవటం మండలం అబ్బవరం పులెం రమేష్ బాబు మంత్రిని కలిసి రైల్వేకోడూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. రహదారుల అభివృద్ధికి మీరు చేసిన కృషి ప్రశంసనీయం అన్నారు. ప్రతిష్టాత్మకంగా మీరు చేపట్టే ప్రతి కార్యక్రమం విజయవంతం అవుతుందని కొనియాడారు. మరి కొన్ని రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు.

అరచేతిలో సూర్యకిరణాలని ఆపగలుగుతామా

- అలా జగన్మోహన్ రెడ్డి రాకను కూడా ఎవరూ ఆపలేరు
- వైసిపి స్టేట్ మైనారిటీ వింగ్ అధికార ప్రతినిధి షేక్ గౌస్ బాషా చాక్లెట్

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్: పోలీసులు ఎన్ని ఆంక్షలు పెట్టినా,కేసులు పెట్టిన ప్రజలు జగన్మోహన్ రెడ్డి కొరకు ప్రాణం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని వైయస్ఆర్సీపీ అధికార ప్రతినిధి గౌస్ బాషా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు నగరం రోడ్లన్నీ ప్రజలతో ప్రతి మలుపులోనూ ఒకే నినాదం వినిపించాయని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వేసిన ఆంక్షలు, పోలీసు బెదిరింపులు, ప్రజలను అణగదొక్కే ప్రయత్నాలన్నీ. అక్కడి ప్రజలు తిప్పి కొట్టారని అన్నారు.జగన్ ఒకసారి చూద్దామని, ఆయనకి నిలబడాలని వేలాదిగా జనం తరలివచ్చారు. ప్రజల ఈ ఆదరణ మరోసారి నిరూపించింది. ప్రజల జగన్ స్థానం మరెవ్వరం దక్కించలేరు. ఎన్ని అవంతరాలు సృష్టించిన జగన్ సైన్యాన్ని ఆపలేరు ఆపలేరు అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రజలకు కాంక్షలు పెట్టకపోతేనే మంచిదని అన్నారు.

చెరువు కట్ట మరమ్మతుల విషయమై వెంటనే తగు చర్యలు తీసుకోవాలి

- రావులపల్లి పంచాయతీ ఉప సర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి

విశాలాంధ్ర–ఖాజీపేట: రావులపల్లి చెరువు కట్ట మరమ్మతుల విషయమై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని రావులపల్లి పంచాయతీ ఉప సర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి పేర్కొన్నారు. గురువారం కేసీ కెనాల్ ఏఈ సుబ్బరాయుడు, రావులపల్లి పంచాయితీ ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి, కేసీ కెనాల్ మెంబర్ లేవాకు నాగముని రెడ్డి రావులపల్లె చెరువు కట్టను పరిశీలించారు. లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ రైతుల కోసం అహర్నిశలు పాటుపడుతుంటే రావులపల్లి చెరువులో పైపులైన్ నిమిత్తం ఇరిగేషన్ డిపార్మెంట్ వారు చెరువు కట్టను ఇష్టానుసారంగా జెసిబి తో తవ్వి వదిలేసారన్నారు. ఇరిగేషన్ డిపార్మెంట్ వారికి ఎన్నిసార్లు కంప్లైంట్ చేసిన వాళ్ళు స్పందించడం లేదని విమర్శించారు. రావులపల్లి చెరువు కింద సుమారు 200 ఎకరాలు సాగు కలదు ఇప్పుడు కేసీ కెనాల్ ఏఈ పరిశీలించి చెరువుకు పూర్తి మొత్తంలో నీరు నింపడం కుదరదు అని తెలిపారున్నారు. అందుకు కారణం చెరువు కట్ట సరిగా లేకపోవడం పైప్ లైన్ కాంట్రాక్టర్ నుంచి ఎటువంటి స్పందన రాకపోవడమేనని తక్షణమే సంబంధిత అధికారులు యుద్ధ ప్రతిపాదికన రావులపల్లి చెరువు కట్ట మరమ్మతులు విషయమై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా రైతులు వేడుకుంటున్నారని అన్నారు. ప్రస్తుతం రైతులు నారు మడులు కోసం అందరూ మొలకవడ్లు తెచ్చుకున్నారని ఇప్పుడు చెయ్యాలా వద్దా అని రైతులు వాపోతున్నారు తక్షణమే చెరువు కట్టకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు.

వైభవంగా గోపాలస్వామి శ్రావణమాసం వారోత్సవాలు

- ఆలయ ధర్మకర్త నందగోపాల్ రెడ్డి బ్రదర్ అమర్నాథ్ రెడ్డి

విశాలాంధ్ర–అట్లూరు: అట్లూరు, రెడ్డిపల్లి, కొ ండూరు గ్రామాల మధ్య శ్రీలంక అభయా రణ్యంలో కొలువై ఉన్న కొండగోపాల స్వామి కొండపై గోపాల స్వామికి అంగరంగ వైభ వంగా శ్రావణమాసం రెండవ శనివారం ప్ర త్యేక పూజలు అలంకరణ భక్తులను ఆకట్టు కునేందుకు "భక్త చింతామణి " నాటకం భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ధర్మకర్త నందగోపాల్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శ్రావణమాసంలో కొండ గోపాల స్వామి కొండకు ప్రత్యేక విశిష్టత ఉంది. లంకమల కొండపై నుంచి ఎటు చూసినా ప్రకృతి అందాలు కనిపించే దం ఆలయం వెనుక భాగం నుంచి చూస్తే అందమైన కోనేరు ఎత్తు పల్లాల కొండలు కనిపిస్తాయి.కడప, నెల్లూరు జిల్లా లనుండే కాకుండా నియోజకవర్గంలోని చుట్టుపక్కల మండలాల నుండి భక్తులు స్వామివారిని దర్శి ంచుకొని స్వామివారి ఆశీస్సులు పొంది స్వా మి వారి కృపకు పాత్రులు కావాలని ధర్మకర్త తెలిపారు. నేడు శుక్రవారం సాయంత్రానికి కొండపైకి చేరుకొనేభక్తులకు రాత్రి అన్న దానం అలాగే చెక్కభజన కార్యక్రమం నిర్వ హిస్తున్నారు. శనివారం వేకువ జామునే స్వా మివారికి అభిషేకం ప్రత్యేక పూజలు, స్వామి వారికి బెంగళూరు నుండి ప్రత్యేకంగా తెచ్చిన పుష్పాల అలంకరణతో స్వామివారికి అలంకరించిన అనంతరం స్వామివారిని దర్శించుకొ వచ్చు అన్నారు. రెండవ శ్రావణ మాసం శనివారం ఆలయ ధర్మకర్త నందగోపాల్ రెడ్డి బ్రదర్ అమర్నాథ్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు పాలకొండు. రాజగోపాల్ రెడ్డి, చౌటపల్లి బోవిళ్ల రాజారెడ్డి, కడప బంగారం దుకాణం యజమాని వెంకటేష్ లు ఏర్పాట్ల పనులలో తల మునకలై ఉన్నారు. కనీవిని ఎరుగని రీతిలో శ్రావణమాసం వారోత్సవాలు నిర్వహించడానికి కృషి చేస్తున్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆలయ ధర్మకర్త కమిటీ సభ్యులు తెలిపారు.

వికలాంగుల ఉపకరణాల పంపిణీకి క్యాంపు

విశాలాంధ్ర–బద్వేలు: బద్వేల్ ప్రాంతంలో ఉన్నటువంటి దివ్యాంగ సోదరి సోదరులారా 05వ తేది మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ హాలింకో కంపెనీ వారి సహకారంతో వికలాంగుల ఉపకరణాలకు సంబంధించిన క్యాంపు నిర్వహించడం జరుగుతున్నది. ఈ యొక్క క్యాంపుకు దివ్యాంగులు అందరు కూడా హాజరై ఉపకరణాలకు సంబంధించినటువంటి వాటిని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేయడమైనది ఇందులో భాగంగా బద్వేల్ మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వ అధికారులు అలింకో కంపెనీ అధికారులు అలాగే వివిధ ప్రతిభావంతుల సంఘం ప్రతినిధులు పాల్గొంటారు మీరు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మీరు వచ్చేటప్పుడు ఆధార్ కార్డు , అంగవైకల్య సర్టిఫికెట్లు, యుడిఐడి కార్డు, కుల ధ్రువీకరణ పత్రము ఆదాయ ధ్రువీకరణ పత్రము, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు, రేషన్ కార్డు, మీ వ్యక్తిగత మొబైల్ నెంబర్లు తప్పనిసరిగా రెండు సెట్లు జిరాక్స్తో హాజరుకావాలని వికలాంగుల హక్కుల సంఘం నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర కడప, అన్నమయ్య జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో
పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్మీడియట్ చదివి, తెలుగు భాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.
పనిచేయవలసిన మండలాలు :
కమలాపురం, జమ్మలమడుగు, ఒంటిమిట్ట, దువ్వూరు, వి.యన్.పల్లి, వల్లూరు,
చక్రాయపేట, సిద్దవటం, బద్వేల్ రూరల్, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, గోపవరం,
బి.కోడూరు, సి.కె.దిన్నె, కాశినాయన, చిట్వేల్, పుల్లంపేట, చిన్నమండ్యం, కె.వి.పల్లి,
కలకడ, కురబలకోట, రైల్వేకోడూరు రూరల్, పీలేరు రూరల్,
తంబళ్లపల్లి, నిమ్మనపల్లి, పెనగలూరు, ఓబులవారిపల్లి, మదనపల్లి రూరల్
వివరాలకు: 99855 89444